



# తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :50 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శనివారం- 22 - నవంబర్- 2025

## పాకిస్థాన్‌లోని కంపెనీలో బాయిలర్ పేలి 15 మంది మృతి

ఫైసలాబాద్ జిల్లాలో నేడు ఉదయం ప్రమాదం

పరారైన ఫ్యాక్టరీ యజమాని, పోలీసులు అదుపులో మేనేజర్

శిథిలాల కింద మరికొంతమంది ఉండవచ్చని చెబుతున్న అధికారులు




## దుబాయ్ ఎయిర్ షోలో కూలిన భారత యుద్ధ విమానం 'తేజస్

విమాన ప్రదర్శన సమయంలో కూలిన తేజస్ యుద్ధ విమానం

కూలిన వెంటనే మంటలు వ్యాపించి దగ్ధమైన విమానం

ఢిల్లీ : దుబాయ్ ఎయిర్ షోలో భారత్‌కు చెందిన తేజస్ ఫైటర్ జెట్ కుప్పకూలింది. విమాన ప్రదర్శన సమయంలో ఈ ఫైటర్ జెట్ ఎత్తు తగ్గుతూ కిందకు వస్తున్నట్టు అనిపించింది. అయితే వేగంగా వెళ్లి ఒక్కసారిగా నేలను తాకింది. కొన్ని క్షణాల వ్యవధిలో




ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల...

## మార్చి 16 నుంచి ఎగ్జామ్స్




- ఏపీలో 2026 పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల
- మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షల నిర్వహణ
- ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షల సమయం
- వివరాలను ప్రకటించిన సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు

## బ్లూ ఎకానమీలో దేశంలోనే ఏపీనే ఫస్ట్

# జీఎస్‌డీపీలోనూ నెం.1: సీఎం చంద్రబాబు

- మత్స్యకారులు, ఆక్వా రైతులకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- ఆక్వారంగాన్ని ఏపీకి ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడి



అమరావతి : ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు అన్ని కలిపి బ్లూ ఎకానమీలో దేశంలోనే ఏపీని ముందు నిలిపాయని గుర్తు చేశారు. రాష్ట్ర జీఎస్‌డీపీ( లోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని, దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడించారు. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద 1 లక్ష 29 వేల 178 మందికి 20 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయంగా రూ.259 కోట్లు అందించామన్నారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించామని తెలిపారు. ఆక్వారంగం బలోపేతానికి 1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఆక్వారంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామని మాట ఇస్తున్నానని అన్నారు. మత్స్యకారులకు ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మిగతా..2లో

తీవ్ర అన్యాయం జరుగుతోంది..

# వాదనలు వినిపించండి

## చంద్రబాబుకు జగన్ లేఖ

- రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరుగుతోందని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం
- 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా చంద్రబాబు పని చేశారని,

అమరావతి : ఏపీ , తెలంగాణ మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీ పంచాయితీ నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరుగుతోందని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. రాబోయే విచారణలో కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్- ముందు ఏపీ వాదనను బలంగా వినిపించాలని కోరారు. కృష్ణా నదిలో 763 ల నీటిని తమకు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని, కేఆర్ఎంబీ అంగీకరిస్తే రాష్ట్రం తీవ్ర అన్యాయానికి గురవుతుందని తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు




ముందు తన తుది వాదనలను సమర్పించి అన్యాయమైన పునర్విభజనను నిరోధించాలని లేఖలో పేర్కొన్నారు.

### టెన్త్ పరీక్షల షెడ్యూల్ రిలీజ్..

రాయలసీమ ప్రాజెక్టుల పట్ల టీడీపీ

## జీ20 సమ్మిట్‌కు ట్రంప్ వెళ్లనందుకే మోదీ హాజరవుతున్నారు




- 20 శిఖరాగ్ర సమావేశానికి బయలుదేరిన ప్రధాని మోదీ- కాంగ్రెస్ విమర్శనాస్త్రాలు
- డొనాల్డ్ ట్రంప్‌తో ముఖాముఖి సంభాషణను తప్పించుకోవడానికి ప్రధాని మోదీ వెళ్లలేదని ఆరోపించారు.

ఢిల్లీ : ప్రధాని మోదీపై కాంగ్రెస్ మరోసారి విమర్శలు గుప్పించింది. దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న

## ఈసీకి మమతా బెనర్జీ లేఖ.. 'ఎక్స్' వేదికగా కౌంటర్ ఇచ్చిన అమిత్ షా




ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ సీఈసీకి మమతా బెనర్జీ లేఖ ఎవరి పేరును, పార్టీని ప్రస్తావించకుండా కౌంటర్ ఇచ్చిన అమిత్ షా

కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శ

ఢిల్లీ : దేశంలోకి వచ్చే చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా

## కర్ణాటక సీఎం మార్పు అంశం...

# కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్

### గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన

- ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్న డీకే శివకుమార్
- కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు



ఢిల్లీ : కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. మిగతా..2లో

## ఇంత జరుగుతున్నా సబిత ఇంద్రారెడ్డి స్పందించకపోవడం దారుణం




- మహేశ్వరంలో సబిత అనుచరులు చెరువులను కబ్జా చేస్తున్నారని ఆరోపణ
- కబ్జాలపై సబిత స్పందించకపోవడం దారుణమన్న కవిత
- హైడ్రా కూడా కబ్జాలను పట్టించుకోవడం లేదని ఆరోపణ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపిందని వ్యాఖ్య

# 15 ఆస్పత్రుల్లో ఎన్ఆర్సీల ఏర్పాటు

రాష్ట్రంలోని 15 ప్రధాన ప్రభుత్వాసుపత్రుల్లో త్వరలో న్యూ ట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లు(ఎన్ఆర్సీ) ఏర్పాటు చేయనున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు.

### ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి



అమరావతి, నవంబరు 21: రాష్ట్రంలోని 15 ప్రధాన ప్రభుత్వాసుపత్రుల్లో త్వరలో న్యూ ట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లు(ఎన్ఆర్సీ) ఏర్పాటు చేయనున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన జారీచేశారు. ఈ కేంద్రాల ద్వారా ఐదేళ్లలోపు చిన్నారులకు వైద్య, పోషకాహార సేవలందుతాయన్నారు. 15 ఎన్ఆర్సీల్లో 11 గిరిజన ప్రాంతాల్లో వస్తాయని పేర్కొన్నారు. వీటన్నింటిలో చిన్నారుల కోసం 115 పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 21 ఎన్ఆర్సీలు ఉన్నాయని, వాటిల్లో 340 పడకలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గ్రామాల్లోని ఆశా, ఎఎన్ఎంలు అందించే సమాచారంతో పీహెచ్‌సీ వైద్యులు చిన్నారులకు పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసిన తర్వాత ఎన్ఆర్సీ కేంద్రాలకు పంపిస్తారని పేర్కొన్నారు.

## ఇండస్ట్రియల్ పాలసీపై కేటీఆర్ అవాస్తవాలు చెప్పారు..




ఇండస్ట్రియల్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలు అడ్డగోలుగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలని ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఫైర్ అయ్యారు. కన్వర్షన్‌కు... భూమికి లింక్ పెట్టి రాజకీయం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జేఎన్‌టీయూ విద్యార్థుల ప్రతిభ దేశానికి గర్వకారణం

- జేఎన్‌టీయూ హైదరాబాద్ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.
- ఇంజనీరింగ్ కళాశాల ఏర్పడి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.



హైదరాబాద్: జేఎన్‌టీయూ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. నుంచి నుంచి వరకు విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

మొదటి పేజి తరువాయి

# పాకిస్థాన్‌లోని కంపెనీలో బాయిలర్ పేలి 15 మంది మృతి

ఢిల్లీ : పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో గల ఒక జిగురు తయారీ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనలో దాదాపు 15 మంది కార్మికులు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఈ దుర్ఘటన లాహోర్ నుంచి 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫైసలాబాద్ జిల్లాలో ఉదయం సంభవించింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాల కింద మరికొంతమంది ఉండి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఫ్యాక్టరీ యజమాని పరారీ కాగా, మేనేజర్‌ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేలుడు తీవ్రత అధికంగా ఉండటం వల్ల సమీపంలోని భవనాలు కూడా దెబ్బతిన్నాయని ఫైసలాబాద్ డిప్యూటీ కమిషనర్ రాజా జహంగీర్ అన్వర్ మీడియాకు వెల్లడించారు. సహాయక బృందాలు ఇప్పటివరకు శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశాయని, గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం సంభవించినందుకు పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంపై ఫైసలాబాద్ కమిషనర్ నుంచి నివేదిక కోరినట్లు తెలిపారు.

# ఈసీకి మమతా బెనర్జీ లేఖ.. 'ఎక్స్' వేదికగా కౌంటర్ ఇచ్చిన అమిత్ షా

అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై మమతా బెనర్జీ సీఈసీ జ్ఞానేశ్వర్‌కు లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని ఆయన నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని అన్నారు. కానీ, కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అయితే, ఆయన నేరుగా మమతా బెనర్జీ పేరును ప్రస్తావించలేదు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని విపక్షాల నుంచి డిమాండ్లు వస్తోన్న విషయం తెలిసిందే. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మమతా బెనర్జీ సీఈసీకి లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆమె ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ రుద్దుతున్నారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని అన్నారు.

# తీవ్ర అన్యాయం జరుగుతోంది.. వాదనలు వినిపించండి: చంద్రబాబుకు జగన్ లేఖ

1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా చంద్రబాబు పని చేశారని, ఆసయంలోనే ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఈ పరిణామం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హక్కులను తీవ్రంగా దెబ్బతీస్తుందని అప్పటి ప్రతి పక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని, అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టించుకోదని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ నిజాయితీ లేని వైఖరి కారణంగానే, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచడానికి అనుమతి ఇచ్చిందన్నారు. 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదీ జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని లేఖలో పేర్కొన్నారు.

త్వరలో రాష్ట్రానికి కుంకీ ఏనుగులు.. తొలి బ్యాచ్ ఆపరేషన్ ఆ జిల్లాలోనే..?

మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది, దీనిలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలి. ఈ కీలక సమయంలో టిడిపి సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిబద్ధతను చూపించాలి. కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టిఎంసి నికర నీటిలో ఒక టిఎంసి అయినా కోల్పోయే పరిస్థితి తలెత్తినా, దానికి టిడిపి ప్రభుత్వమే బాధ్యత వహించాలి." అని లేఖలో జగన్ డిమాండ్ చేశారు.

# ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల... మార్చి 16 నుంచి ఎగ్జామ్స్

ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు శుక్రవారం ప్రకటించింది. ఈ పరీక్షలను మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్లు బోర్డు వెల్లడించింది. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ ప్రకటనతో విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై స్పష్టత వచ్చింది. హాల్ టికెట్లు, ఇతర వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## పరీక్షల తేదీల పూర్తి వివరాలు

మార్చి 16: ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్-1) మార్చి 18: సెకండ్ లాంగ్వేజ్ మార్చి 20: ఇంగ్లీష్ మార్చి 23: గణితం మార్చి 25: ఫిజిక్స్ (భౌతికశాస్త్రం) మార్చి 28: బయాలజీ (జీవశాస్త్రం) మార్చి 30: సోషల్ స్టడీస్ (సాంఘికశాస్త్రం) మార్చి 31: ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ పేపర్-2) ఏప్రిల్ 1: సెకండ్ లాంగ్వేజ్ (పేపర్-2)

# ఇంత జరుగుతున్నా సబిత ఇంద్రారెడ్డి స్పందించకపోవడం దారుణం

హైదరాబాద్: మాజీ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి అనుచరులే చెరువులను కబ్జా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కబ్జాలపై ఆమె స్పందించకపోవడం దారుణమని కవిత విమర్శించారు. హైడ్రా కూడా కబ్జాలను పట్టించుకోవడం లేదని ఆమె అన్నారు. మహేశ్వరంలోని రావిర్యాల, మంత్రాల చెరువులలో సబితా ఇంద్రారెడ్డి అనుచరులు కబ్జాలకు పాల్పడుతున్నారని, కానీ హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని ఆమె నిలదీశారు. ముస్ముందు ఈ కబ్జాలకు సంబంధించి పూర్తి వివరాలను హైడ్రాకు సమర్పిస్తామని, వారు ఏం చర్యలు తీసుకుంటారో చూస్తామని అన్నారు. హైడ్రా ప్రత్యేకంగా సర్టిఫైడ్ ఏజెన్సీగా ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. కబ్జాలకు సంబంధించిన వివరాలను హైడ్రాకు ఇస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వెళతారేమోనని ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు, ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తనకు తెలిసిందని ఆమె అన్నారు.

# కర్ణాటక సీఎం మార్పు అంశం... కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్



ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్?దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

స్పందించిన సిద్ధరామయ్య

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

# బ్లూ ఎకానమీలో దేశంలోనే ఏపీనే ఫస్ట్ - జీఎస్‌డీపీలోనూ నెం.1: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. వేట నిషేధ సమయంలో భృతిని రూ.20 వేలకు పెంచామని గుర్తు చేశారు. మత్స్య సంపద ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతామన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక : గంగపుత్రుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యకారులు%-%ఆక్వా ఫార్మర్లు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అన్నారు. మత్స్య ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతికత ప్రోత్సాహం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత, నీలి విప్లవం సాధించే మార్గం అంతర్జాతీయ పోటీకి ఆక్వా రంగాన్ని సిద్ధం చేసే ప్రణాళికలు వేస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు, ఆక్వా ఫార్మర్లకు ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమగ్ర సర్వేకు ప్రభుత్వం శ్రీకారం : మరోవైపు మత్స్యకారుల సర్వోతోముఖాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ఉద్దేశించిన సమగ్ర సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మెరైన్



ఫిషరీస్ సెన్సస్-2025 పేరిట కేంద్ర మత్స్యశాఖ అధికారులు పూర్తి వివరాలు సేకరించేందుకు అయిదేళ్లకొకసారి గణన నిర్వహిస్తున్నారు. వేట సాగించే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయంతోపాటు రాయితీపై డీజిల్, పడవలు, వలలు, వివిధ పరికరాలు అందిస్తున్నారు. సర్వే డిసెంబరు 18వ తేదీతో పూర్తి కానుంది. వాస్తవ జీవన స్థితిగతులపై : మత్స్యకారుల గణనలో వాస్తవ జీవన స్థితిగతులను తేల్చనున్నారు. ఈ వృత్తిపై ఆధారపడి ఎంతమంది ఉన్నారు? ఇతర వృత్తుల్లో ఎందరున్నారు? అందులో ఎంత మందికి మత్స్యకార సంక్షేమ పథకాలు అందుతున్నాయి? అక్షరాస్యులెందరు? వృత్తి ద్వారా వచ్చే ఆదాయమెంత? ఖర్చులు, తదితర అంశాలపై దృష్టిసారించనున్నారు. వీటితోపాటు బోట్ల వివరాలు సైతం లెక్కించనున్నారు. మొత్తం 177 అంశాలపై వివరాలు సేకరిస్తున్నారు. ఆయా వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. యానిమేటర్లను నియమించి : సర్వేను పక్కాగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మత్స్యకార ప్రాంతాల్లో పరిస్థితులపై అవగాహన కలిగినవారినే సిబ్బందిగా నియమించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన స్థానిక యువతీ, యువకులను ఎంపిక చేశారు. ఒక్కొక్కరికి 500 కుటుంబాలు కేటాయించగా, ఒక్కో కుటుంబానికి రూ.50 చొప్పున సర్వే సిబ్బందికి చెల్లించ నున్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాల వృద్ధికి సర్వే దోహదపడనున్నట్లు అధికార యంత్రాంగం చెబుతోంది. రాష్ట్రంలో మత్స్య దిగుబడుల్లో విశాఖ హార్బర్ కీలక పాత్ర పోషిస్తోంది. సముద్ర జలాల్లో మత్స్యవేటకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా సడలించిన నిబంధనలు కూడా ఎంతగానో ఉపకరించనున్నాయి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రాయతీలు, ఆర్థిక సహకారం అందిస్తు ప్రోత్సహిస్తున్నాయి.

# జీ20 సమ్మిట్‌కు ట్రంప్ వెళ్లనందుకే మోదీ హాజరవుతున్నారు

మొదటి పేజి తరువాయి



జీ-20 శిఖరాగ్ర సమావేశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెళ్లనందుకే ప్రధాని మోదీ హాజరవుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. ఇటీవలే మలేసియాలోని కౌలాలంపూర్ వేదికగా జరిగిన ఆసియాన్ సమ్మిట్?కు డొనాల్డ్ ట్రంప్‌తో ముఖాముఖి సంభాషణను తప్పించుకోవడానికి ప్రధాని మోదీ వెళ్లలేదని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై జైరాం రమేశ్ ట్వీట్ చేశారు. "ప్రధాని మోదీ దక్షిణాఫ్రికాలో జరగబోయే జీ20 శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరించడంతో ప్రధాని మోదీ సేఫ్ అయ్యారు. కొన్ని రోజుల క్రితం ఇండియా-ఆసియాన్ శిఖరాగ్ర సమావేశం కోసం మోదీ కౌలాలంపూర్?కు వెళ్లలేదని మర్చిపోకండి. ఎందుకంటే ఆ సమ్మిట్?కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హాజరయ్యారు. ట్రంప్ నుంచి తప్పించుకునేందుకు ఆసియాన్ సమ్మిట్?కు మోదీ హాజరుకాలేదు. దక్షిణాఫ్రికాలో జరగబోయే జీ20 థీమ్? సంఘీభావం, సమానత్వం, స్థిరత్వం. అయితే అమెరికా ఈ జీ20 సమావేశాన్ని వ్యతిరేకిస్తుందని యూఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చెప్పడం అసాధారణం. యాదృచ్ఛికంగా మే 10వ తేదీ సాయంత్రం 5.37 గంటలకు ఆపరేషన్ సిందూర్‌ను అకస్మాత్తుగా నిలిపివేస్తున్నట్లు ప్రపంచానికి తెలియజేసిన మొట్టమొదటి వ్యక్తి కూడా అదే మార్కో రూబియో."అని జైరాం రమేశ్ పోస్టులో పేర్కొన్నారు.

ఆ సమ్మిట్?లో మోదీ పాల్గొంటారా? : జైరాం రమేశ్

2026లో అమెరికా ఆతిథ్యం ఇవ్వనున్న తదుపరి జీ20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారిందని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. "జీ20 అధ్యక్ష పదవి ఏటా రొటేషన్ అవుతుంది. 2023 నవంబరులో ఇండోనేసియా నుంచి భారత్ జీ20 పగ్గాలను స్వీకరించింది. 2024లో భారత్ బ్రెజిల్‌కు జీ20 పగ్గాలు అప్పగించింది. ఈ ఏడాది జీ20 పగ్గాలను అమెరికాకు దక్షిణాఫ్రికా అప్పగిస్తుంది. వచ్చే ఏడాది తదుపరి %+%20 శిఖరాగ్ర సమావేశం అమెరికాలో జరుగుతుంది. అప్పటికి బహుశా అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం పూర్తవుతుంది. అయితే గత ఏడు నెలల్లో తానే ఆపరేషన్ సిందూర్?ను నిలిపివేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 61సార్లు చెప్పారు. రాబోయే ఏడాదిలో ఆయన ఆ వాదనను ఎన్నిసార్లు పునరావృతం చేస్తారో ఊహించుకోండి. వచ్చే ఏడాది జీ20 సమావేశంలో పాల్గొని తన మంచి స్నేహితుడితో సంబంధాలను మోదీ మెరుగుపర్చుకుంటారా? లేదా కరచాలనాలకే మాత్రమే పరిమితమవుతారా? అని తెలుస్తుంది. అసలు జీ20 సమావేశానికి వెళ్తారో లేదో వెల్లడవుతుంది. కాలమే అన్నింటినీ నిర్ణయిస్తుంది" అని జైరాం రమేశ్ తెలిపారు.

## దక్షిణాఫ్రికాకు మోదీ

దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న జీ-20 దేశాల శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ప్రధాని మోదీ శుక్రవారం జోహన్నెస్ బర్గ్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో ఆయన కీలక ప్రకటన చేశారు. ఆఫ్రికాలో జరుగుతున్న జీ20 సమ్మిట్?ను ప్రత్యేక శిఖరాగ్ర సమావేశంగా అభివర్ణించారు. అలాగే దక్షిణాఫ్రికాలోని ప్రవాస భారతీయులను కలిసేందుకు ఉత్సాహంగా ఉన్నానని అన్నారు. ప్రవాసులతో తన రాబోయే సంభాషణను వ్యక్తిగత ఆప్యాయత, సాంస్కృతిక అనుసంధాన క్షణంగా అభివర్ణించారు. "దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్ బర్గ్‌లో జరిగే జీ20 శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతాను. ఈ జీ20 సమ్మిట్ ఆఫ్రికాలో జరుగుతున్నందున ఇది చాలా ప్రత్యేకమైన శిఖరాగ్ర సమావేశం. అక్కడ ప్రపంచంలోని పలు అంశాలు, సమస్యల గురించి చర్చిస్తాం. శిఖరాగ్ర సమావేశంలో వివిధ ప్రపంచ నాయకులను కలుస్తాను. ఈ ఏడాది జీ20 థీమ్ సంఘీభావం, సమానత్వం, స్థిరత్వం. వసుధైవ కుటుంబం, ఒకే భూమి- ఒకే కుటుంబం- ఒకే భవిష్యత్తు అనే భారత్ దార్శనికతకు అనుగుణంగా నేను ఈ సమ్మిట్‌లో దేశం వాణిని వినిపించడానికి ప్రయత్నిస్తాను." అని మోదీ ప్రకటన విడుదల చేశారు.

## అమెరికా బాయ్ కాట్

దక్షిణాఫ్రికాలో జరిగే జీ20 సమ్మిట్?లో జరిగే అధికారిక చర్చల్లో అమెరికా పాల్గొనడం లేదని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా అమెరికా గురించి ప్రతికూలంగా మాట్లాడుతున్నారని, అలాంటి భాషను యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన బృందం అభినందించదని అన్నారు. జీ20కి అమెరికా ఆతిథ్యమిస్తుందని గుర్తించడానికి మాత్రమే దక్షిణాఫ్రికాలో అమెరికా రాయబారి ఉన్నారని పేర్కొన్నారు. సౌతాఫ్రికా అధ్యక్షుడు చెబుతున్నట్లు, అధికారిక చర్చల్లో పాల్గొనడానికి కాదన్నారు. కాగా, ఈ జీ20 సదస్సుకు అమెరికా నుంచి ఎవరూ హాజరు కాబోరని ఇటీవల యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. దక్షిణాఫ్రికాలో మైనారిటీలైన శ్వేతజాతి రైతులను చూస్తున్న తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాగే దక్షిణాఫ్రికాను జీ20 గ్రూప్ నుంచి తొలగించాలని కోరారు.

# దుబాయ్ ఎయిర్ షోలో కూలిన భారత యుద్ధ విమానం 'తేజస్

మొదటి పేజి తరువాయి

మంటలు చెలరేగి ఫైటర్ జెట్ పూర్తిగా దగ్ధమైంది. ఘటనాస్థలంలో భారీగా పొగలు అలుముకున్నాయి. తీవ్ర గాయాలతో పైలట్ ప్రాణాలు కోల్పోయారు. పైలట్ మృతిని భారత వైమానిక దళం ధ్రువీకరించింది. భారత వాయుసేనలో వినియోగిస్తున్న తేలికపాటి యుద్ధ విమానం తేజస్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల 40 నిమిషాల సమయంలో ప్రదర్శన చేస్తూ కూలిపోయింది. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందారు. ఈ ఘటనపై భారత వైమానక దళం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. పైలట్ కుటుంబానికి సానుభూతి ప్రకటించింది. ఈ ప్రమాదానికి గల కారణంపై విచారణకు ఆదేశిస్తున్నట్టు తెలిపింది. "దుబాయ్ ఎయిర్‌షోలో తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో పైలట్‌కు తీవ్ర గాయాలై మృతిచెందడం దిగ్భ్రాంతికరం. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ కష్ట సమయంలో పైలట్ కుటుంబానికి అండగా ఉంటాం. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపడుతాం."

భారత వాయుసేన



## ఆకాశాన్ని అలుముకున్న నల్లటి పొగ

ఫైటర్ జెట్ కూలిన నేపథ్యంలో విన్యాసాలు జరుగుతున్న దుబాయ్ వరల్డ్ సెంట్రల్?లోని అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నల్లటి పొగ ఆకాశాన్ని అలుముకుంది. ఈ క్రమంలో ఒక్కసారిగా సైరన్లు మోగాయి. యుద్ధ విమానం ఒక్కసారిగా కూలి మంటలు చెలరేగిన దృశ్యాలు సోషల్? మీడియాలో వైరల్‌గా మారాయి. నెగెటివ్ జీ-ఫోర్స్ టర్న్ నుంచి పైలట్ యుద్ధవిమానాన్ని వెనక్కి మళ్లించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రపంచంలోనే అతిపెద్ద వైమానిక ప్రదర్శన అయిన దుబాయ్ ఎయిర్‌షోలో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన విమానయాన సంస్థలు ఈ ఎయిర్‌షోలో పాల్గొని సందడి చేస్తాయి.

## భారీగా తేజస్ విమానాల కొనుగోళ్లకు ఆర్డర్లు

తేజస్ యుద్ధ విమానం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్-లో తయారైంది. ఇది పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 4.5వ తరం ఫైటర్‌జెట్. భారత్ తయారు చేసిన తొలితరం యుద్ధ విమానం తేజస్ ఎంకే 1భారీగా తేజస్ విమానాల కొనుగోళ్లకు ఇప్పటికే వైమానిక దళం ఆర్డర్లు ఇచ్చింది. 350కి పైగా తేజస్ విమానాలను ఇండక్ట్ చేసుకునేందుకు సిద్ధమైంది. గత అక్టోబర్‌లో 2 విమానాలను వైమానికదళానికి అందించింది.

## తేజస్ ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి

కాగా, ఈ యుద్ధ విమానాలు ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి. అంతకుముందు ఈ ఏడాది మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో తేజస్ ఫైటర్ జెట్ శిక్షణ సార్టీలో ఉండగా కూలిపోయింది. ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు.

# ఇండస్ట్రియల్ పాలసీపై కేటీఆర్ అవాస్తవాలు చెప్పారు..

హైదరాబాద్, నవంబరు21 తెలంగాణలో గత కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక ఆరాచకానికి పాల్పడిందని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆలోచనలో ఇంకా మార్పు రావడం లేదని మండిపడ్డారు. ఇండస్ట్రియల్ పాలసీపై కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కేటీఆర్ అవాస్తవాలు చెప్పారని ఫైర్ అయ్యారు. ఇండస్ట్రియల్ పాలసీపై కేటీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు మంత్రి శ్రీధర్ బాబు.



## బీఆర్ఎస్ హయాంలో జీవోలు..

లీజ్ భూములను ఫ్రీ హోల్డ్ చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవోలు తెచ్చారని గుర్తుచేశారు. ఫ్రీ హోల్డ్ భూములకు ఇన్ఫాక్ట్ ఫీజు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చే ప్రయత్నం చేస్తోందని స్పష్టం చేశారు. కేటీఆర్ చెప్పే 30శాతం భూమి విలువ కాదని... కేవలం కన్వర్షన్ ఫీజు మాత్రమేనని తేల్చిచెప్పారు. ఫ్రీ హోల్డ్‌కు... లీజు భూములకు సంబంధం లేకుండా కేటీఆర్ వ్యాఖ్యలు చేశారని దుయ్యబట్టారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో తెచ్చిన జీవోలను ఇప్పుడు అమలు చేస్తున్నామని వివరించారు. ఇండస్ట్రియల్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలు అడ్డగోలుగా ఉన్నాయని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలని ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహించారు. కన్వర్షన్‌కు... భూమికి లింక్ పెట్టి రాజకీయం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి శ్రీధర్ బాబు.

## బెదిరింపులకు పాల్పడుతున్నారు..

'గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక భూములు కన్వర్షన్ చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా బీఆర్ఎస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. పరిశ్రమలు కావాలి అనుకునే వాళ్లే దరఖాస్తు చేసుకోవచ్చు. కేటీఆర్ చెప్పిన పేర్ల కలిగిన వాళ్లు ప్రభుత్వంలో లేరని.. వారితో ఎంవోయూ చేసుకున్నట్లు నిరూపిస్తే మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయొద్దు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ అవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుపడుతుంది. సొంత భూములు ఉన్న వాళ్లు కన్వర్షన్ చేసుకోవచ్చు. కేటీఆర్ గాలి మాటలు మానుకోవాలి. కన్వర్షన్ వల్ల రూ.4 వేల కోట్ల నుంచి రూ.5వేల కోట్లు వస్తుందని అంచనా వేస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## కేటీఆర్ పొంతన లేకుండా మాట్లాడుతున్నారు..

'ఫ్రీ హోల్డ్, లీజ్ ల్యాండ్ మధ్య పొంతన లేకుండా కేటీఆర్ మాట్లాడారు. అర్థవంతమైన చర్చ మొదలు పెడితే సమాధానం చెప్పొచ్చు కానీ అవాస్తవాలు ప్రచారం చేయడంలో మీ తర్వాతే ఎవరైనా... ఇష్టారాజ్యంగా కేటీఆర్ మాట్లాడుతున్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించి గత ప్రభుత్వం ఒక గ్రిడ్ పాలసీ తెచ్చింది. వారు అప్పుడు చేసిన పనులన్నీ బయటకు తీయాల్సి ఉంది. అప్పుడు కన్వర్షన్ ఫీజు తీసుకుని పాలసీ తెచ్చారు.. మరి ఇందులో ఎన్ని లక్షల కోట్ల మతలబు ఉందో కేటీఆర్ చెప్పాలి. ఆనాడు ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర గౌరవం గురించి ఆలోచించి భయాందోళనలు సృష్టించలేదు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆదాయ వనరులకు గండి పెట్టాలని బీఆర్ఎస్ చూస్తోంది' అని మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు.

## బీఆర్ఎస్‌కు పగలే చుక్కలు..

'పరిశ్రమలు కావాల్సిన వారు ఫీజు కట్టుకుంటారు. ఆధారాలు ఉంటే మాట్లాడండి. కేటీఆర్ చెప్పిన పేర్లు ఉన్న వారు ప్రభుత్వంలో లేరు. ఎవరితో ఒప్పందం చేసుకున్నామో ఆధారాలు బయట పెట్టండి.. మేం ఎలాంటి చర్యలు తీసుకుంటామో చూడండి. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినప్పటి నుంచి బీఆర్ఎస్‌కు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. అందుకే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. మీరు చేస్తే ఏదైనా మంచిది. కానీ మా ప్రభుత్వ ఆలోచన.. పెట్టుబడులు రావాలి, ఉపాధి అవకాశాలు పెంచాలని ఆలోచన చేస్తున్నాం. మా ప్రభుత్వం హైదరాబాద్‌ని గ్లోబల్ సిటీ చేయాలని చేస్తున్న ఆలోచనలని అడ్డుకోవాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారు' అని మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## పీకే జీరో నుంచి హీరో కాగలడా

అధునాతన సామాజిక మాధ్యమాల యుగం మనది. మేధాపరమైన చర్చ కంటే%-% ఒక చిన్న, పదునైన సౌండ్‌బైట్ అత్యంత ప్రభావశీలంగా ఉంటుంది. కనుకనే బిహార్‌లో ఓట్ల లెక్కింపు రోజున, సంచలనాత్మక ఫలితాలపై నా వార్తా వ్యాఖ్య ప్రారంభమవనున్నదని సూచిస్తూ నేను చేసిన ఒక వ్యాఖ్యకు సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి వెన్వెంటనే వైరల్ అయింది. బిహార్ ప్రజాస్వామ్య పోరులో హీరోగా ప్రభవించవలసిన జన్‌సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ జీరోగా ఉండిపోయాడనేదే నేను చేసిన వ్యాఖ్య. అవును, ఆ వ్యూహ శూరుడు విజయ శూన్యుడుగా మిగిలిపోయాడు మరి. 2014 సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోదీ ప్రచార వ్యూహాలను రచించి, పీకేగా భారతీయ జనతా పార్టీ శ్రేణులలో ఆదరాభిమానాలు పొందిన ప్రతిభాశాలి ప్రశాంత్ కిశోర్. మోదీ కొలువును వీడి, సొంత మార్గంలో ముందుకు సాగిన అదే పీకే, బిహార్‌లో తనకొక రాజకీయ భవిష్యత్తును నిర్మించుకునేందుకు తొలిసారి ప్రయత్నించి, ఘోరంగా విఫలమవడం బీజేపీ శ్రేణులను అమితంగా ఆనందభరితులను చేసింది. అదలావుంచితే పీకే పరాజయంపై నా వ్యాఖ్య ఆయన మద్దతుదారులకు ఏ మాత్రమూ నచ్చలేదు. నాపై కొండెత్తున మండిపడ్డారు. నేనా వ్యాఖ్యను ఎటువంటి దురుద్దేశంతోనూ చేయలేదు. ఇది స్పష్టం. పీకే అభిమానులు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు. వివిధ పార్టీలకు ఎన్నికల వ్యూహాలను రూపొందించి, వాటి విజయాలకు కారకుడైన ఈ ప్రతిభాశాలి, రాజకీయ నాయకుడుగా పరిణమించిన తరువాత ఆయన భవిష్యత్తుపై మీడియాలో అనేక ఊహాగానాలు సాగాయి. అంతిమంగా బిహార్ ఓటర్లు తమ తీర్పు చెప్పారు: జన్‌సురాజ్ పార్టీ ఒక్క సీటూ గెలుచుకోలేదు. కేవలం 3.4 శాతం ఓట్లు మాత్రమే కైవసం చేసుకోగలిగింది. ఈ నేపథ్యంలో అడగవలసిన సమంజసమైన ప్రశ్న: ఎన్నికల రాజకీయాలలో ఆయనకు తొట్టతొలుతనే విజయం ఎందుకు లభించలేదు? రాజకీయ నాయకుడుగా భవిష్యత్తు లేని వ్యక్తి అని పీకే గురించి ఒక నిశ్చిత అభిప్రాయానికి రావడం సరైన విషయమేనా? మన దేశంలో శీఘ్రంగా అధికారానికి రాగల ఒక కొత్త రాజకీయ పార్టీని నెలకొల్పడమనేది చాలా కష్టం. ఇటీవలి కాలంలో అటువంటి సాఫల్యాన్ని సాధించిన అసాధ్యుడు అరవింద్ కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీని ప్రారంభించిన కొద్ది నెలల్లోనే ఆయన ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారు. ఆ తరువాత పంజాబ్‌లో సైతం తన పార్టీకి అధికారాన్ని సాధించగలిగారు. 'అవినీతిపై భారత్ పోరు' ఉద్యమంలో కీలక పాత్ర వహించడం ద్వారా ఆమ్‌ఆద్మీ పార్టీ ఢిల్లీలో అధికారాన్ని సాధించుకున్నది. పంజాబ్‌లో అకాలీదళ్%-% బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనపై తీవ్ర అసంతృప్తికి లోనైన సిక్కు ఓటర్లు ఆమ్‌ఆద్మీ పార్టీకి పట్టంగట్టారు. పంజాబ్‌లో అధికారానికి వచ్చే నాటికే ఆమ్‌ఆద్మీ పార్టీ యశో కాంతులు మసకబారాయి. మరిన్ని రాష్ట్రాలలో ఆ పార్టీ విస్తరణ, అధికార సాధన అసాధ్యమైపోయింది. గత శతాబ్ది తుది దశకాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.టి రామారావు అనితర సాధ్యమైన రాజకీయ చరిత్ర సృష్టించారు. అదే కాలంలో అసోంలో వలసకారుల వ్యతిరేక ఉద్యమం నిర్వహించిన విద్యార్థులు 'అసోం గణ పరిషత్' అనే రాజకీయ పార్టీని స్థాపించి అధికారానికి వచ్చారు. అయితే వారి అధికార వెలుగులు ఎంతో కాలం ప్రకాశించలేదు. ఆ తరహా విజయాలు సాధించడం ప్రశాంత్ కిశోర్‌కు అసాధ్యం. ఎందుకని? సామాజిక జీవితంలోను, రాజకీయ వ్యవహారాలలోను కుల అనుబంధాలే ప్రథమ గణ్యత పొందే బిహార్ ఆయన రాజకీయ కర్మక్షేత్రం కావడమే. 2024లో గాంధీ జయంతి రోజున జన్‌సురాజ్ పార్టీని నెలకొల్పిన క్షణం నుంచి 2025 అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసేదాకా ప్రశాంత్ కిశోర్ ప్రజల మధ్యే ఉంటూ వచ్చారు. బిహార్ నలుమూలలా పల్లె పల్లెనూ ఆయన సందర్శించారు. ప్రజలతో సంభాషిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే వాటినెలా పరిష్కరిస్తుందో ఓటర్లకు ఓర్పుతో, నేర్పుగా వివరించారు. సకల సామాజిక వర్గాలకు ఆమోదయోగ్యమయ్యే రీతిలో జన్‌సురాజ్‌ను నిర్మించేందుకు ప్రాధాన్యమిచ్చారు నిజానికి ఆయన రాజకీయ పార్టీలకు ఎన్నికల వ్యూహాలను రూపొందించే వృత్తిలోనే కొనసాగి ఉంటే మరింతగా కోటీశ్వరుడు అయివుండేవారు. అయినా రాజకీయాలలోకి ప్రవేశించారు. వ్యక్తిగత ఆకాంక్ష, విజయగర్వాతిశయం, చిక్కులను ఎదుర్కొనే తెగువ.. కారణం ఏదైతేనేమి పీకే రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అదీ ఒక అసాధారణ మార్గంలో. ఎనలేని ఆత్మవిశ్వాసంతో 'జన్‌సురాజ్'ను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు సాహసించారు. ఎంతో శ్రమించారు. ప్రజల ఆదరాభిమానాలను విశేషంగా సముపార్జించుకున్నారు. ప్చ్.. వాటిని ఓట్లుగా మార్చుకోవడంలో విఫలమయ్యారు. ఓట్లు డిజిటల్ విశ్వం నుంచి ఊడిపడవు. వీధులలో విశ్వసనీయత పొందితేనే అవి లభ్యమవుతాయి. అందుకు ప్రజల నమ్మకం పొందాలి. బహుజన్ సమాజ్ పార్టీని నెలకొల్పిన కాన్షీరామ్ శక్తిమంతుడు అయినప్పటికీ దేశ రాజకీయాలపై తనదైన ముద్ర వేసేందుకు ఆయనకు చాలా కాలం పట్టింది. ఆయన ఒకసారి సుప్రసిద్ధంగా ఇలా చెప్పారు: 'మొదటి ఎన్నికను ఓడిపోవడానికి పోరాడాను, ఇతరులను ఓడించడానికి రెండోదాన్ని పోరాడాను, మూడోది విజయం సాధించేందుకు పోరాడాను'.

# మళ్లీ మొదటికి!

రాష్ట్ర ప్రభుత్వాలకూ, గవర్నర్లకూ తలెత్తే వివాదాల విషయంలో చివరకు కేంద్ర ప్రభుత్వానిదే పైచేయి అయింది. శాసనసభలు ఆమోదించాక రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లుల్ని నెలల తరబడి పెండింగ్‌లో ఉంచుకోవటాన్ని తప్పుబడుతూ మొన్న ఏప్రిల్‌లో తమ ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పును గురువారం సర్వోన్నత న్యాయస్థానపు రాజ్యాంగ ధర్మాసనం తప్పుబట్టింది. రాష్ట్రపతికీ, గవర్నర్లకూ గడువు విధించటం చెల్లదని అభిప్రాయపడింది. ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును నేరుగా ప్రస్తావించకుండా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 14 ప్రశ్నల రూపంలో సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయాన్ని కోరిన మీదట రాజ్యాంగ ధర్మాసనం తన ఉద్దేశాన్ని తెలియజేసింది. రాజ్యాంగ విధులు నిర్వర్తించే సందర్భంగా ఆచరణలో తలెత్తే సమస్యల విషయంలో ఏ పక్షానికీ గెలుపోట ములుండవు. మూడు వ్యవస్థల్లో ఏ ఒక్కటి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన ఆచరణ కనబరచకపోయినా అంతిమంగా నష్టపోయేది ప్రజలే. అలా చూస్తే రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయం కొంత నిరాశ కలిగిస్తుంది. గవర్నర్లకూ, ప్రభుత్వాలకూ తలెత్తే వివాదాలు జటిలమైనవి. ఎన్నికల సమయంలో పలు వాగ్దానాలు చేసి అధికారంలోకొచ్చిన పక్షం తన వాగ్దానాలు నెరవేర్చటం కోసం లేదా ప్రజల ప్రయోజనాల కోసం బిల్లులు తెస్తాయి. చట్టసభల్లో అవి ఆమోదం పొందు తాయి. తీరా గవర్నర్ల దగ్గర నెలల తరబడి పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. మరి ప్రజలిచ్చిన రాజకీయాధికారం ఏమై పోవాలి? కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ లేదా కూటమి పాలిస్తుంటే ఇలాంటి సమస్య తలెత్తదు. భిన్నమైన పరిస్థితులున్నప్పుడే ఇబ్బందులేర్పడుతున్నాయి. కేంద్రంలో యూపీఏ ఉన్నా, ఎన్డీయే ఉన్నా ఇదే ధోరణి. రాజ్యాంగ ధర్మాసనం కూడా ఈ సంగతిని గమనించింది. బిల్లుల్ని పరిశీలించటంలో రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే వ్యవధికి ఒక స్థాయి 'స్థితిస్థాపకత' ఉంటుందని అంగీకరి స్తూనే దీర్ఘకాలం బిల్లును పెండింగ్‌లో పెట్టడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని చెప్పడం కొంతవరకూ రాష్ట్రాలకు ఊరట. రాష్ట్రపతి సంధించిన ప్రశ్నలపై అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాం తప్ప ద్విసభ్య ధర్మాసనం లోగడ వెలువరించిన తీర్పుతో దీనికి సంబంధం లేదని రాజ్యాంగ ధర్మాసనం చెప్పడం గమనార్హం. గవర్నర్లు ఏళ్ల తరబడి బిల్లుల్ని పెండింగ్‌లో పెట్టి ప్రజల ద్వారా ఎన్నికైన చట్టసభల్ని నిరర్థకంగా మార్చడం సరికాదని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్లకు హితవు చెప్పింది. కానీ మారిందేమీ లేదు. అందుకే కావొచ్చు... ద్విసభ్య ధర్మాసనం రాజ్యాంగంలోని 142వ అధికరణం కింద తనకు దఖలు పడిన అధికారాలను వినియోగించుకుంటూ బిల్లు ఆమోదానికి గవర్నర్లకూ, రాష్ట్రపతికీ మూడు నెలల గడువు విధించి, ఆ తర్వాత ఆమోదం పొందినట్టే భావించాలన్నది. ఇది సరి కాదని, ఇలా చేయటమంటే ఒక



రాజ్యాంగ వ్యవస్థ మరో రాజ్యాంగ వ్యవస్థ అధికారాలను చేతుల్లోకి తీసుకోవటమే అవుతుందని ధర్మాసనం తెలిపింది. అదే సమయంలో గవర్నర్లు బిల్లులపై ఏదో ఒకటి చెప్పటానికి 'హేతుబద్ధమైన వ్యవధి'కి మించి తీసుకుంటే మాత్రం సమీక్షించే అధికారం ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం చెప్పటం రాష్ట్రాలకు కొంత వరకూ ఉపశమనం. రాష్ట్రపతికిచ్చిన ప్రత్యుత్తరంలో 'హేతుబద్ధమైన వ్యవధి' అనడం తప్ప, దాన్ని ఎలా నిర్ధారించాలన్నది చెప్పలేదు. అదే జరిగుంటే గవర్నర్ల పెత్తనానికి కాస్తయినా అడ్డుకట్ట పడేది. రాజ్యాంగ ధర్మాసనం ఈ విషయంలో మౌనంగా ఉండి పోవటం వల్ల ఎప్పటిలాగే బిల్లు ఆగిపోయినప్పుడల్లా న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదు. రాజ్యాంగ అధికరణం 200 ప్రకారం తన ఆమోదం కోసం వచ్చిన బిల్లుపై గవర్నర్ ముందు మూడు ప్రత్యామ్నాయాలుంటాయి. ఆమోదించటం, రాష్ట్రపతి పరిశీలనకు పంపటం, వెనక్కి తిప్పిపంపటం. ఏ ప్రత్యామ్నాయాన్ని ఎంపిక చేసుకోవాలన్నది గవర్నర్‌కుండే విచక్షణాధికారం. కానీ ఇదంతా సవ్యంగా సాగకపోవటమే సమస్య. గవర్నర్ల నియామకాలు రాజకీయపరమైనవి అయినప్పుడు వారి నిర్ణయాలపైనా ఆ ప్రభావం పడుతుంది. చట్టం చేయటమే ఇందుకు పరిష్కారమని రాజ్యాంగ ధర్మాసనం అన్నది.

# బిహార్ ఎస్ఐఆర్ వివాదం.. విపక్ష ఆరోపణల్లో వాస్తవాలు ఉన్నాయా?

బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారత ఎన్నికల సంఘం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి పార్టీలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలైతే ముఖ్యంగా ఎన్డీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ తీర్మానాలు కూడా చేయడం గమనార్హం.

చట్టం ఉంటేనే.. ఎమ్మెల్యే సీట్లు కేటాయిస్తారా? మహిళల హక్కులపై సుప్రీంకోర్టు జోక్యం

ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని, విపక్షాలకు చెందిన వారి ఓట్లను తొలగి స్తుందని పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడమే కాకుండా కాంగ్రెస్ అగ్రనేత ఓట్ చోరీ పేరుతో బిహార్‌లో భారీ యాత్ర కూడా నిర్వహించింది. ఈ నేపథ్యంలో విపక్షాలు తమ ఓటమికి అసలు కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటూ ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతూ ప్రజలకు చేరువైతే వచ్చే ఎన్నికల్లో అయినా విజయాన్ని సాధించే అవకాశం ఉంటుందనడంలో సందేహం లేదు.

ఎముక మజ్జ మార్పిడి సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎప్పుడు?

ఎస్.ఐ.ఆర్ అంటే భూతమైపోయిందా?

అయితే విపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిజమేనా? అందుకే ఎన్డీయే పక్షాలు భారీ విజయాన్ని నమోదు చేశాయా అనే సందేహాలు రేకెత్తుతున్నాయి. ఎన్నికల ఫలితాలు, అధికార, విపక్షాలకు వచ్చిన, ఎన్నికల సంఘం ప్రకటించిన ఓట్ల సంఖ్యను పరిశీలిస్తే నిజానిజాలు తెలుస్తాయనడంలో సందేహం లేదు. వాస్తవానికి ప్రతి ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఓటర్ జాబితా సవరణ, కొత్త ఓటర్లను చేర్చడం, లేని వారిని తొలగించడం మామూలుగా నిర్వహించే ప్రక్రియే. అయితే బిహార్‌లో ప్రత్యేక పరిస్థితులు, విదేశీ అక్రమ చొరబాటుదారుల దృష్ట్యా ఎస్.ఐ.ఆర్. నిర్వహించినట్లు ఈసీ ప్రకటించింది. భారతీయులు కాని వారు, అనర్హులు ఓటేయడానికి ఎట్టి పరిస్థితుల్లో కూడా అనుమతించబోమని, అలాగే డూప్లికేట్ ఓట్లు, వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించడం మామూలేనని ఈసీ ప్రకటించింది.

విద్యార్థుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వ అర్హత పరీక్షల ఫీజులు..

అన్ని పార్టీలకూ భారీగా ఓట్ల పెంపు..

ఇక విపక్షాల ఆరోపణల్లో నిజమెంత అనే విషయాన్ని పరిశీలిస్తే ఆర్జేడీకి 2020 ఎన్నికల్లో 97,38,855 ఓట్లు పోలవగా ఈసారి 1,15,46,055 ఓట్లు వచ్చాయి. అలాగే కాంగ్రెస్ పార్టీకి 2020 ఎన్నికల్లో 39,95,319 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో ఈ సంఖ్య మరింత పెరిగి 43,74,579 ఓట్లు వచ్చాయి. అంటే ఆర్జేడీకి గతంలో కంటే 18,07,200 ఓట్లు అధికంగా రాగా, కాంగ్రెస్ పార్టీకి 3,79,260 ఓట్లు అధికంగా పోలవడం గమనార్హం. ఒకవేళ విపక్షాలు ఆరోపించినట్లుగా ఎస్.ఐ.ఆర్. ద్వారా ఎన్నికల సంఘం కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరించినట్లయితే ప్రధాన విపక్ష కూటమి పార్టీలకు ఓట్లు భారీగా తగ్గిపోవాలి కదా అని బీజేపీ అనుకూల వర్గాలు



వాదిస్తున్నాయి. అనర్హులైన వారి ఓట్లతో విపక్షాలు గెలువాలనుకోవడం శోచనీయమని వారు విమర్శిస్తున్నారు. అక్రమంగా దేశంలోకి చొర బడడమే నేరమైతే ఎన్నికల ప్రక్రియను అక్రమ ఓటింగుతో ప్రభావితం చేసే అవకాశం కల్పించాలని విపక్షాలు ఆశించడం దారుణమని వారు దుయ్యబడుతున్నారు.

అసమానతల అగాధంలో భారత విద్యా వ్యవస్థ

ప్రజా తీర్పును పరిహసించడమే!

అలాగే 2020 ఎన్నికల్లో బీజేపీకి 82,02,067 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో 1,00,81,143 ఓట్లు వచ్చాయి. అంటే బీజేపీకి కూడా 18,79,076 ఓట్లు గతంలో కంటే ఎక్కువగా వచ్చాయి. ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన జేడీయూకి 2020 ఎన్నికల్లో 64,85,179 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో 96,67,118 ఓట్లు పడ్డాయి. అంటే 31,81,939 ఓట్లు అధికంగా పోలయ్యాయి. వాస్తవాలు ఇలా ఉండగా ఇప్పటికీ కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలు ఎస్.ఐ.ఆర్. నిర్వహించి ఈసీ తమకు రావాల్సిన ఓట్లను తొలగించడంతోనే బీజేపీ, ఎన్డీఏ పార్టీలు భారీ విజయాన్ని సాధించాయని విమర్శించడం ప్రజా తీర్పును పరిహసించడం కాక మరేమిటి? వాస్తవానికి ఎన్డీఏ పక్షాలలో ఉన్న ఐక్యత విపక్షాలలో లేకపోవడం ఒక కారణం కాగా తమ మిత్రపక్షాలకు ఓటు బదిలీ జరగకపోవడం మరో కారణంగా చెప్పవచ్చు.

ఓటమి, గెలుపు మధ్య చిన్న గీత

అంతేకాకుండా పొత్తు కుదరకపోవడంతో 11 స్థానాల్లో మిత్ర పక్షాలే స్నేహపూర్వక పోటీ అంటూ పోరాడటం, ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మకపోవడంతో పాటు ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ప్రకటించడం కూడా రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి మిత్రపక్షాలకు నచ్చలేదు. ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటన కార్యక్రమానికి రాహుల్ గాంధీ హాజరు కాకపోవడం కూడా ఆ కూటమిలో ఉన్న విభేదాలను బయట పెట్టినట్లయింది. అంతేకాకుండా ఆర్జేడీ అరాచక పాలనను నితీశ్ కుమార్ పది హేనేళ్ల పాలనతో ప్రజలు పోల్చుకోవడం కూడా విపక్షాల ఘోర వైఫల్యానికి కారణంగా పేర్కొనవచ్చు.

## ప్రతిపక్షం ప్రజలకు చేరువైతేనే..

ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఎన్డీయే పక్షాల నాయకులు, ఒకవేళ ఈసారి ఎన్డీయేకు ఓటేయకపోతే జంగిల్ రాజ్ మళ్లీ వస్తుందని, ప్రజలు అభివృద్ధికి దూరమవుతారని చేసిన విమర్శలను సమర్థంగా తిప్పికొట్టడంలో ఇండియా కూటమి పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయి. ఇండియా కుటమిలోని లోపాలు, నితీశ్ కుమార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమ చేసిన రూ.10 వేల ఆర్థిక సహాయం కూడా ఆ పార్టీల విజయానికి బాటలు వేసింది. అంతేకాకుండా హర్ ఘర్ జల్ యోజన, ఉజ్వల గ్యాస్ యోజన, పీ.ఎం. ఆవాస్ యోజనతో పాటు ప్రధానమంత్రి మోడీపై ఉన్న విశ్వాసం కూడా ఎన్డీఏ పక్షాల విజయానికి కలిసి వచ్చిందని చెప్పవచ్చు. ఏది ఏమైనా విపక్షాలు తమ ఓటమికి అసలు కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటూ ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతూ ప్రజలకు చేరువైతే వచ్చే ఎన్నికల్లో అయినా విజయాన్ని సాధించే అవకాశం ఉంటుందనడంలో సందేహం లేదు.

# ఎన్నాళ్లీ ప్రతీకార రాజకీయాలు?

రాష్ట్రంలో గత రెండేండ్లుగా ప్రతిపక్షాన్ని కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు టార్గెట్ చేస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని వ్యూహాత్మక కుట్రలు అమలు చేస్తూనే ఉన్నాయి. కేసీఆర్, కేటీఆర్ లక్ష్యంగా రాజకీయాలు చేయడంలో రేవంత్-బీజేపీ రహస్య బంధం బయటపడుతూనే ఉన్నది. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలహీనపర్చి, ఆ రాజకీయ స్పేస్‌ను అక్రమించుకోవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తుంటే, కేసీఆర్ కుటుంబంపై రాజకీయ కక్షతో ప్రధాని మోదీ ఆదేశాలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారు. తెలంగాణలో కేటీఆర్ టార్గెట్‌గా బడే భాయ్, చోటే భాయ్ రాజకీయాలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని బీఆర్ఎస్ నేతలపై రాజకీయ ప్రేరేపిత కేసులు పెడుతున్నారు. పొలిటికల్ వెండెట్టాతో వేధింపులకు గురిచేస్తున్నారు. సహజంగా దేశంలో కాంగ్రెస్, బీజేపీలు రాజకీయంగా బద్ధ శత్రువులు, సైద్ధాంతిక విరోధులు. కానీ, తెలంగాణలో మాత్రం వారిది పేగుబంధం. చీకటి ఒప్పందాలతో రహస్యంగా పనిచేసే బహిరంగ మిత్రులు వారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలంటే జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు గిట్టదు. ప్రాంతీయ పార్టీలను, యువ నాయకత్వాన్ని రాజకీయంగా నిర్మూలించడం, ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడమే జాతీయ పార్టీల ఎజెండా. ఇప్పటికే ఉత్తరాదిలోని ప్రాంతీయ పార్టీలను కాంగ్రెస్, బీజేపీలు నిర్వీర్యం చేశాయి. నిన్నటికి నిన్న బీహార్‌లో ఆర్జేడీని కాంగ్రెస్, బీజేపీలు కలిసి మట్టికరిపించాయి. అంతకుముందు యూపీలో సమాజ్‌వాదీ పార్టీని, కర్ణాటకలో జేడీఎస్‌ను, ఢిల్లీలో ఆప్‌ను, మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను ఇంకా అనేక ప్రాంతీయ పార్టీలను పూర్తిగా బలహీనపర్చాయి. వాస్తవానికి దేశంలో యువ నాయకత్వం ఎదుగుదలను నిరోధించడమే మోదీ-బీజేపీల ఎజెండా. అందుకే అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, కేటీఆర్, ఉదయనిధి స్టాలిన్ వంటి యువ నేతలను బీజేపీ టార్గెట్ చేసింది. ఉత్తరాదిలో అనుసరించిన వ్యూహాన్నే తెలంగాణలోనూ బీజేపీ-కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్నాయి. అందులో భాగంగానే తెలంగాణలో మోదీ ఎజెండాను రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తూ బడే భాయ్, చోటే భాయ్ ఉమ్మడిగా ఎత్తులు వేస్తున్నారు. కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టేందుకు జాతీయ స్థాయిలో బద్ధ విరోధులైన వారు సైతం ఆప్తమిత్రులుగా వ్యవహరిస్తున్నారు. అందుకే మోదీ, రేవంత్‌రెడ్డి వేర్వేరు గొంతుకల నుంచి ఒకే స్వరం వినిపిస్తున్నారు. జాతీయ పార్టీల



వైఫల్యాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలనను విమర్శిస్తూ ఆయన నిత్యం ప్రజాక్షేత్రంలో తిరుగుతున్నారు. బీజేపీ మత రాజకీయాలను, కాంగ్రెస్ విధ్వంసక పాలనను కడిగిపారేస్తున్నారు. దీంతో తెలంగాణలో రేవంత్‌రెడ్డికి, బీజేపీకి కేటీఆర్ టార్గెట్ అయ్యారు. బడే భాయ్, చోటే భాయ్‌లకు కేటీఆర్ ఉమ్మడి శత్రువుగా మారారు. తెలంగాణలో బీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ పార్టీగా ఎదగడం, ఆ పార్టీకి ఉద్యమ నేపథ్యం ఉండటంబీ యువ నాయకుడిగా, విజనరీగా, పరిపాలనాదక్షుడిగా కేటీఆర్‌కు దేశవిదేశాల్లో మంచి పేరుండటం, ఆయనలో నాయకత్వ లక్షణాలు ఉండటంతో ఎప్పటికైనా కాంగ్రెస్, బీజేపీలకు ప్రమాదకరంగా మారుతారన్న భయంతోనే కేటీఆర్‌ను వారు టార్గెట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. దక్షిణాదిలో పవన్ కల్యాణ్, లోకేష్ వంటి యువ నేతలను బీజేపీ ప్రోత్సహిస్తున్నా, వారు కేటీఆర్ ఇమేజ్‌ను, చరిష్మాను అందుకోవడం లేదు. అందుకే నేరుగా కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ, రేవంత్‌రెడ్డి ఆ పార్టీ ముఖ్యమంత్రి అయినప్పటికీ బీజేపీ ఎజెండానే ఆయన అమలు చేస్తున్నారు. అందులో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. గత ప్రభుత్వంలో అధికారుల పొరపాట్లను కేటీఆర్‌కు, కేసీఆర్‌కు అంటగడుతూ రేవంత్‌రెడ్డి, బీజేపీలు వెండెట్టా రాజకీయాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఫార్ములా ఈ- రేస్‌ను పదే పదే తెరపైకి తెస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ పేరుతో కేసీఆర్‌ను వేధింపులకు గురిచేస్తున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఎప్పటికప్పుడు యాక్టివ్‌గా ఉంచుతూ, ప్రజల్లో సీరియస్‌గా తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై కేటీఆర్ నిరంతరం పోరాటం చేస్తున్నారు. దాంతో ఢిల్లీలోని బీజేపీ సర్కార్ ఆదేశాల మేరకు తెలంగాణలో కేసీఆర్, కేటీఆర్‌ల వ్యక్తిత్వ హననానికి రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నారు. ఒకవైపు అక్రమ కేసులతో కేటీఆర్‌ను, కేసీఆర్‌లను వ్యక్తిగతంగా, కుటుంబపరంగా ఇబ్బందులకు గురిచేస్తూనే, రాజకీయంగా వారు యాక్టివ్‌గా లేకుండా ఒక క్రమపద్ధతిలో కుట్రలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తున్న కేటీఆర్ దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారు. అందుకే పార్టీని, క్యాడర్‌ను రాజకీయంగా డీమోరలైజ్ చేసేందుకు ప్రతీ సందర్భంలోనూ అక్రమ కేసులను తెరపైకి తెస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఇదే విధంగా చేశాయి. పార్లమెంట్ ఎన్నికల సమయంలోనూ ఇలాగే అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించాయి. రేవంత్, మోదీ ఏకమై కేసీఆర్, కేటీఆర్‌లపై అక్రమ కేసులు పెట్టించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయంగా బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే దమ్ములేక కేసులు, విచారణలు అంటూ కుతంత్రం పన్నారు. మరీ ముఖ్యంగా కాళేశ్వరం పేరిట కేసీఆర్‌ను, ఫార్ములా ఈ-కార్ రేస్ పేరుతో కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై, కేసీఆర్ కుటుంబంపై తప్పుడు ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా తమ వైఫల్యాలను ఎండగడుతూ ప్రభుత్వాన్ని ఇరుకునపెడుతున్న కేటీఆర్‌ను మానసికంగా ఇబ్బంది పెట్టడానికి లీక్ వార్తలతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. బీఆర్ఎస్ బలపడుతుందని గ్రహించిన ప్రతీసారి, అసెంబ్లీ సమావేశాలకు ముందు, ఏదైనా ఎన్నికల సమయంలో.. ఇలా కేటీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఇది రేవంత్‌రెడ్డికి దీర్ఘకాలిక ఎజెండాగా మారింది. తాజాగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిచినప్పటికీ పార్టీలో మాత్రం ఆ ఉత్సాహం లేదు.

# గ్రంథాలయం విజ్ఞాన భాండాగారం



తాడేపల్లిగూడెం **అక్షర విజేత** : పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: గ్రంథాలయం విజ్ఞాన భాండాగారమని విద్యార్థులతో సహా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు భవిష్యత్తును తీర్చి దిద్దుకునేందుకు గ్రంథ పఠనాన్ని అలవర్చుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశాన్ని స్థానిక గ్రంథాలయంలో గురువారం నిర్వహించారు. సమావేశానికి ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి వి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో మాట్లాడిన వక్తలు గ్రంథాలయ ఆవశ్యకతను దాని వలన విద్యార్థులకు కలుగు ప్రయోజనాలను వివరించారు. వారోత్సవాల సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్నివీసు కృష్ణమోహన్ , ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళి, తాడేపల్లిగూడెం ఎంపీడీవో చంద్రశేఖర్, ఆదిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ లక్ష్మి సరోజ్, బుక్ రీడర్స్ క్లబ్ సభ్యులు గరికపాటి బాపయ్య శర్మ, పత్తి వీరాస్వామి, లక్ష్మణ్, జానుబాబు, కోపల్లె శ్రీనివాస్, వి రామాంజనేయులు, కె.వి సత్య ప్రకాష్, బి మధుసూదన్ పాల్గొన్నారు.

# దుమ్ము ధూళి తొ పరేషాన్ అవుతున్న ప్రజలు



గోపాలపట్నం **అక్షర విజేత** ::: దుమ్ము ధూళి గాలిలో చక్కర్లు కొడతుండటంతొ కొత్తపాలెం ప్రజలు పరేషాన్ అవుతున్నారు, గ్రేటర్ విశాఖ 89 వ వార్డు కొత్తపాలెం ప్రధాన రహదారి లొ ఇటీవల జివిఎంసి డ్రైనేజీ విస్తరణ పనులు చేపట్టింది, దీని లొ బాగంగా డ్రైనేజీ నిర్మాణం కొరకు త్రవ్వగా వచ్చిన మట్టిని అక్కడ నుండి పూర్తిగా తొలగించక పోవడంతొ ఆమట్టి ఎండకు ఎండి ధూళి గా మారి వాహనాలు రాకపోకలు తొ గాల్లో తేలుతూ అటుగా వస్తూ పోతూ ఉన్న పాదచారులు,వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు,అలాగె ఈ రహదారికి ఆనుకుని ఉన్న ఇల్లలోకి అలాగే సాపులలోకి ధూళి చొరబడటం తొ తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నామని,ఇళ్లలో వస్తువులు ధూళి దుమ్ము బారిన పడి పాడవుతున్నాయని జివిఎంసి అధికారులు దీనిపై ధృష్టి సారించి డ్రైనేజీ పనులు జరిగేంతవరకూ ఉదయం సాయంత్రం తూచా తప్పకుండా నీల్ల ట్యాంకర్ తొ తడిపె విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరూతున్నారు.

# ప్రమాదం పొంచిఉంది అధికారులూ పట్టించుకోరా



గోపాలపట్నం **అక్షర విజేత** : గోపాలపట్నం బంకు జంక్షన్ నుండి ఎస్.బి.ఐ ఎటిఎం సెంటర్ ప్రక్కనుండి ఇందిరా నగర్, లక్ష్మి నగర్ పోవు రహదారి ప్రారంభం లొ ప్రమాదం పొంచి ఉంది,గతంలొ ఈ రోడ్డు నిర్మాణం సమయంలో వేసిన శిలాఫలకం నేలనుండి వేరుపడి ప్రక్కనె ఉన్న కిరాణా దుకాణం గోడకు ఆనుకుని ఉంది,ఇటుగా పోయే ఎం వాహనం అయినా ఢీకొనడంతొ అటుగా పొయె పాదచారులపైన గాని,వాహన చోదకులపైన గాని పడి ప్రమాదం జరిగె అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు, ప్రమాదం జరగక ముందే ఈ శిలాఫలకం అక్కడనుంచి తొలగించాలని,ఈ ప్రాంత ఎమ్మెల్యేకు,జివిఎంసి అధికారులకు స్థానికులు మొరపెట్టుకున్నారు.

# పుస్తక పఠనమే సృజనాత్మకత పెంపుకు మూలం

మర్రిపాడు ఎంఈఓ తిరుపతయ్య



మర్రిపాడు/నెల్లూరు **అక్షర విజేత** : విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకుంటే వారిలోని సృజనాత్మక విలువలు మరింత పెరుగుతాయని మర్రిపాడు ఎంఈఓ 1 తిరుపతయ్య ఉద్ఘాటించారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ అధికారి నారాయణరావు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పి పద్మలత అధ్యక్షతన నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు మరియు బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామాజిక విలువలు, సంస్కార విద్య గురించి తెలుసుకునేందుకు గ్రంథాలయంలోని పుస్తకాలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు ప్రతి విద్యార్థి బాల్యం నుండే గ్రంథాలయానికి వెళ్లడం దినచర్యగా మలుచుకోవాలని సూచించారు అనంతరం వారోత్సవాల సందర్భంగా స్థానిక జడ్పీ హైస్కూల్ , కేజీబీవీ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ నెల్లూరు మరియు శాఖా గ్రంథాలయం మర్రిపాడు తరపున ఎంఈఓ 1 తిరుపతయ్య, ఎంఈఓ 2 ధనలక్ష్మి, హెచ్ఎం పద్మలతలను సాలు వాళ్లతో సన్మానించడం జరిగింది. వారోత్సవాల నిర్వహణలో తనకు సహకరించిన గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు



# అల్లిపూడి గ్రామాన్ని దత్తత తీసుకున్న ప్రభుత్వ విప్ దివ్య

గ్రామానికి కావాల్సిన మౌలిక వసతులను సమీక్షించిన ప్రత్యేక అధికారి.





కోట నందూరు **అక్షర విజేత** :కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్య కోటనందూరు మండలంలోని అల్లిపూడి గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. అల్లిపూడిలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు ప్రజలు గ్రామానికి కావలసిన మౌలిక వసతులపై ప్రత్యేక వినతులు ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి వి శ్రీధర్ అల్లిపూడి గ్రామాన్ని సందర్శించి గ్రామానికి కావాల్సిన వసతులను స్వయంగా పరిరక్షించి గుర్తించారు. గ్రంథాలయమును రైతు సేవా కేంద్రంగా, తాండవ నదిపై అంబేద్కర్-2 కాలనీకి వెళ్ళుటకు వంతెన నిర్మాణం, స్మశాన వాటిక అభివృద్ధి, సిసి రోడ్ల నిర్మాణం, డ్రైన్లు అవసరమైనవి గా గుర్తించారు. వీరి వెంట కోటనందూరు ఎంపీడీవో పి వెంకటనారాయణ, తుని ఎంపీడీవో కే సాయి నవీన్, ఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో రాజగోపాల్, పంచాయతీ కార్యదర్శి డి చిన్న జోగయ్య, సచివాలయ సిబ్బంది, తుని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు అంకంరెడ్డి బుల్లిబాబు, గ్రామ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధిపై సమీక్ష అల్లిపూడి గ్రామ పర్యటన అనంతరం ప్రత్యేక అధికారి కోటనందూరు ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తుని ఎంపీడీవో కే సాయి నవీన్, ఏఈ పంచాయతీరాజ్, ఏఈ ఇరిగేషన్ తాండవ, మండల వ్యవసాయ అధికారి ఇతర మండల స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు

అన్నదానం, కేక్ కటింగ్ కార్యక్రమాలుముఖ్యఅతిథిగా ఏపీయూడబ్ల్యూజే మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ షేక్ మస్తాన్వలి











చిలకలూరిపేట **అక్షర విజేత** :ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు, పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో పలు సేవా, శుభాకాంక్ష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ప్రశాంతి వృద్ధాశ్రమంలో అన్నదానంఅశోక్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీయూడబ్ల్యూజే మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ షేక్ మస్తాన్వలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అడపా అశోక్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని తెలిపారు.ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కేక్ కటింగ్ ముఖ్యఅతిథిగా ఎన్ వి ఎస్ ప్రసాద్ (వార్త)అనంతరం, నరసరావుపేట సెంటర్లోని ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట కార్యాలయంలో క్లబ్ సభ్యులు అడపా అశోక్ కుమార్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ కట్ చేశారు. అనంతరం క్లబ్ సభ్యులందరూ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసి, కేకు తినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్వీఎస్ ప్రసాద్ (వార్త) పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎలక్ట్రానిక్ మీడియా ఐ న్యూస్ ఆలపాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో వేడుకలు అదేవిధంగా, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఐ న్యూస్ ఆలపాటి ఆంజనేయులు కార్యాలయంలో అడపా అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను అడపా అశోక్ కుమార్ కట్ చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేదూరు ఆంజనేయులు కార్యాలయంలో శుభాకాంక్షలుచివరగా, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు మేదూరు ఆంజనేయులు కార్యాలయంలో కూడా అధ్యక్షులు అశోక్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అడపా అశోక్ కుమార్ కేక్ కట్ చేసి అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులందరూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో పలువురు పాత్రికేయులు, క్లబ్ సభ్యులు పాల్గొని అడపా అశోక్ కుమార్ గకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ ధరియావలి, ఏపీయూడబ్ల్యూజే మాజీ కౌన్సిల్ మెంబర్ షేక్ మస్తాన్ వలి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వార్త ప్రసాద్,ఆలపాటి ఆంజనేయాలుతోట మల్లిఖార్జున రావు,సత్యం ,సయ్యద్ సిద్ధిక్, గూదూరి సుబ్బు,దీవి దాసు మేదూరి ఆంజనేయాలు,వై శ్రీధర్.సి సి. సుభాని. కోచర్ల చందు, రావిపాటి రాజా. కే.రమేష్.ఎన్ .శ్రీకాంత్ .కొనికి సాంబశివరావు.మనోహర్,సుందర్ బాబు, ప్రసాదు, యాసం రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చంద్రశేఖరుడి స్థానం పదిలం

మనిషి సౌమ్యుడే కానీ గురువులను మించిన ఘనుడు చంద్రశేఖరుడు..

పదవులు కాదు ప్రజలే శాశ్వతమని నమ్మే ప్రజా సేవకుడు



నెల్లూరు బ్యూరో **అక్షర విజేత** : : సాధారణంగా నేటి సమాజంలో విద్యార్థులను సరైన మార్గంలో నడిపించేందుకు గురువు అనగా ఉపాధ్యాయుడు యొక్క కృషి ఎంత విలువైనదో అదేవిధంగా రాజకీయ చదరంగంలో కూడా అంతటి నేర్పరితనము చాకచక్యం వంటి గుణగణాలను కలిగిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అని అంటే ఉన్నారనే చెప్పుకోవచ్చు. వారు మరెవరో కాదు నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అని చెప్పుకోవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఎటువంటి రాజకీయ చరిత్ర లేని కుటుంబం నుంచి వచ్చి కిష్ట చైతన్య విద్యా సంస్థలు నెలకొల్పి అనేక వేల మందికి స్వచ్ఛమైన నాణ్యతతో కూడిన విద్యను అందిస్తూ.. విద్యార్థులకు సంస్కారంతో కూడిన నడవడికను సరైన మార్గంలో నడిపిస్తూ..రెడ్ క్రాస్ చైర్మన్ గా అధిక కాలం కొనసాగిస్తూ.. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేసి తనలోని ఔన్నత్యాన్ని అందరికీ కనిపించేలా పలు సేవా కార్యక్రమాలు ఆయనను ఎమ్మెల్సీగా గెలుపొందించెందుకు ఎంతో సహాయపడింది. నాకేమీలే నాకంటూ ఆదాయం తెచ్చిపెట్టే కళాశాలలు.. పాఠశాలలు చానానే ఉన్నాయి కదా అంటూ ఏనాడు విశ్రాంతి తీసుకోలేదు.. రాజకీయమన్నాక విమర్శలు ప్రతి విమర్శలు వస్తాయని ఆయనకు తెలుసు..కానీ అన్నిటికీ నిలబడి ఒగ్గాడు నేడు నెగ్గాడు. సౌమ్యంగా ఉన్నాడని ఎగతాళి చేశారు కానీ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాడని మరిచిపోయారు బహుశా.. ప్రజల మనసులను గెలవాలి కానీ రాజకీయ చదరంగంలో అత్యున్నత స్థానాల కోసం పార్టీ పెద్దలకు అనుగుణంగా భజనలు చేస్తూ.. ఎదుటి పార్టీని పార్టీలో ఉన్న నాయకులపై నీచపు దిగజారుడు విమర్శలు చేయడం కాదు బహుశా అని నిలవెత్తు నిదర్శనంగా నిలిచాడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.. రాజకీయంగా రంగ ప్రవేశం చేసిన నాటి నుండి నేటి వరకు ప్రజలతో మమేకమవుతూ ప్రజల మధ్యనే ఉంటూ కరోనా విజృంభించి ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న సమయంలో ప్రతి ఒక్కరికి తాను అండగా ఉన్నానంటూ నిత్యవసర సరుకులు భోజన వసతి ఏర్పాటుచేసి తన ఔనత్యాన్ని చాటి చూపాడు. అదేవిధంగా ఇటీవల మోంత తుఫాన్ దాటికి నెల్లూరు సిటీ పరిధిలో ఉన్నటువంటి పెన్నా పరివాహక ప్రాంతాల ప్రజలకు భోజన వసతి ఏర్పాట్లు చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు చేరవేసి తన నిస్వార్థ సేవ గుణాన్ని పదిమందికి చాటి చూపాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటి కాదు రెండు కాదు ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలు మరెన్నో.. వాస్తవానికి ఇప్పటికి ఇప్పుడు మద్యంతర ఎన్నికలు సంభవించినా సరే నెల్లూరు సిటీ వైసీపీ సీటు అత్యధిక మెజారిటీతో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడం ఖాయమని నాయకులు కార్యకర్తలు కాలర్ ఎగరవేసి మరీ చెప్తున్నారు అంటే ప్రజలలో ఆయనకు ఎంత పబ్లిసిటీ ఉందో మరే ప్రత్యేకించి చెప్పవలసిన అక్కర్లేదు. ఈ విధంగా వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలను కలుపుకుపోతూ ప్రజల యొక్క యోగక్షేమాలను అన్నివేళలా తానై అండదండగా ఉంటూ లీడర్ అనే పదానికి నిర్వచనంగా నడుచుకుంటున్నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

# కాపు వారి కార్తీక మాస వన సమారాధన మహోత్సవం



మంగళగిరి **అక్షర విజేత** :కాపు వారి కార్తీక మాస వన సమారాధన మహోత్సవం నవంబర్ 23వ తేదీన ఆదివారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరంలోని బాంబుల నాయుడు తోటలో కార్తిక వన సమారాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కాపు జె ఏ సి నాయకులు జొన్న రాజేష్ తెలిపారు. గురువారం సాయంత్రం తాడేపల్లి ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ నాయకులు మాట్లాడుతూ23వ తేదీన జరిగే కాపు వారి కార్తీక మాస వన సమారాధన మహోత్సవనాకి కాపు కుటుంబ సభ్యులందరూ విచ్చేసి జయప్రదం కోరారు. కార్తిక వన సమారాధనలో పిల్లలకు ఆటల పోటీలు మహిళలకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ తిరుమల శెట్టి మురళీకృష్ణ,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, కాపు రక్షణ వేదిక నాయకులు చందు భవన్నారాయణ, జాతీయ కాపు సంఘం ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి రాము, కాపు చైతన్య రథం నాయకులు పులిగడ్డ సత్యనారాయణ, తోట సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఖాదీ బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు



కోట నందూరు **అక్షర విజేత** :కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం మాజీ ఆర్థిక మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని రాష్ట్ర ఖాదీ బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వచ్చిన కన్నబాబు యనమలతో బేటీ అయ్యారు.ఖాదీబోర్డు కార్యకలాపాలు ఇతర సమస్యలను చర్చించారు.అదేవిధంగా పార్టీ సంస్థాగత వ్యవహారాలను కూడ చర్చించారు.ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ పార్టీకి నిస్వార్థ సేవలందించే నాయకులకు అధిష్ఠానం సముచిత గౌరవం ఇస్తుందన్నారు.సమావేశంలో తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి, ప్రత్తిపాడు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

బంగారు పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే



మంత్రాలయం **అక్షర విజేత** :పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి విచ్చేశారు. వీరు శ్రీ మఠం కారిడార్ కు చేరుకోగానే పీఆర్వో ఐ.పి.నరసింహ మూర్తి,సహాయ పీఆర్వో హెూన్నళ్ళి వ్యాసరాజు ఆచార్ ఘన స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని కుంకుమార్చన, మహా మంగళహారతి వంటి విశేష పూజలు చేపట్టారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం శ్రీ మఠంలో నిర్వహించిన బంగారు పల్లకి సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొన్నారు. తదనంతరం వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజీ శేష వస్త్రము,శ్రీ రాఘవేంద్ర స్వామి మెమోంటో,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ద్వార పాలకులు ప్రకాష్ స్వామి, పవన్ స్వామి, అనంత స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13 న హిందూ సమ్మేళనం మహాసభకు శ్రీ మఠం పీఠాధిపతి కి ఆహ్వానం పత్రిక అందించిన

బిజెపి నాయకులు గురురాజు దేశాయ్ మరియు దయాసాగర్





మంత్రాలయం **అక్షర విజేత** :డిసెంబర్ 13 వ తారికున ఎమ్మిగనూరు పట్టణం తేరుబజారు నందు జరుగు హిందు సమ్మేళనం మహా సభకు మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వాములవారి మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుభుదేంద్ర తీర్థ స్వాములవారిని ముఖ్య అథితులుగా ఆహ్వానం తెలుపడానికి మఠాధీశులవారిని కలసిన ఆర్ ఎస్ ఎస్ మరియు బిజెపి నాయకులు...స్వామివారు అక్షింతలు ప్రసాదం ఇచ్చి అందరినీ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం సందర్భంగా బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ మరియు దయాసాగర్ మాట్లాడుచూ 13 న జరిగే హిందు సమ్మేళనం మహా సభకు దాదాపుగా 10 వేలమంది హాజరవుతారని తెలిపారు.ఆర్ ఎస్ ఎస్ మరియు వి హెచ్ పి నాయకులు నక్కలమిట్ట నరసప్ప, నాగేశప్ప, రామలింగప్ప, వీరేష్ అలాగే బిజెపి నాయకులు రామన్న గౌడు, శిల్పి భాస్కర్ మరియు సొషల్ మీడియ కన్వినర్ దండు వీరేశ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల దగ్గర నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న బాలికల పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తిని సస్పెండ్ చేయాలి

అవినీతికి పాల్పడ్డాడని విచారణలో తెలిసినా కూడా చర్యలు తీసుకోవడంలో ఆర్జెడి డీఈఓ ల వైఫల్యం



ఎమ్మిగనూరు **అక్షర విజేత :** స్వయంగా ఆర్జెడి డీఈవో సమక్షంలో ఎమ్మిగనూరు బాలికల పాఠశాల. హెచ్ ఎం కృష్ణమూర్తి అవినీతిపై విచారణవారాలు గడుస్తున్న కూడా చర్యలు తీసుకోవడం లేదని ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు శేఖర్ ఉదయ్ కృష్ణ రఘునాథ్ మాట్లాడుతూ కొన్ని వారాల క్రితం బాలికల పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి విద్యార్థుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని స్వయంగా ఆర్జెడి డీఈవోలు వచ్చి విచారణ చేయడం జరిగింది ఆ విచారణలో భాగంగా అధికారుల విద్యార్థులను వివరణ వారు మేము డబ్బులు ఇచ్చామననే కోణంలో అధికారులకు చెప్పారు అని విచారణలో అవినీతికి పాల్పడినట్లు కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తూఉన్న కూడా పై అధికారులు మాత్రం ఎలాంటి స్పందన లేకుండా ఆయనకు అవినీతి హెచ్ఎం కు వత్తాసు పలకడం తగదని అదేవిధంగా పేద విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు కట్టుకోలేక ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఉచిత విద్య గవర్నమెంట్ పాఠశాలలకు వెళ్తే గవర్నమెంట్ పాఠశాలల్లో కూడా డబ్బులు వసూలు చేయడం దారుణమని విద్యార్థి సంఘాలుగా మేము దీనిని ఖండిస్తూ నామని అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థుల కోసం విద్యార్థుల భవిష్యత్ కోసం కొన్ని కోట్లల్లో ఖర్చులు పెడుతూ ఉన్న మరల పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి అవి సరిపోనట్టుగా విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కడం జరుగుతుంది అని వారు అన్నారు ఇకనైనా పై విద్యాధికారులు దీనికి స్పందించి మీరు ఆయనను సస్పెండ్ చేసి పేద విద్యార్థుల జీవితాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.

## కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి కు వత్తాసు పలుకుతున్న డీఈవో ను, జి సి డి వో. ను సస్పెండ్ చేయాలి

పెద్దకడుబూరు కేజీబీవీ ప్రిన్సిపాల్ రుక్సానను కొనసాగించాలి

అవినీతి ఆరోపణ లు ఎదుర్కొంటూన్న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయకుండా పక్షపాత ధోరణి లో బదిలీ వెనుక అంతర్యం ఏమిటి



ఎమ్మిగనూరు **అక్షర విజేత :**పెద్దకడబూరు కస్తూర్బా గాంధీ పాఠశాలకు ఇటీవల మద్దికేర కేజీబీవీ పాఠశాల నుండి బదిలీ పై వచ్చినటువంటి ప్రిన్సిపల్ జ్యోతి కి వత్తాసు పలుకుతూ పెద్దకడబూరు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ గా నియమించినటువంటి జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ, జిసిడిఓ లను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెదకడుబూరు లో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ పాఠశాల ముందు విద్యార్థి సంఘాలుగా ధర్నా నిర్వహించడం జరిగింది ,ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు శేఖర్ నాయుడు ,ఉదయ్, రఘు ,కాజా, కృష్ణ మాట్లాడుతూ గతంలో మద్దికేర కేజీబీవీ ప్రిన్సిపల్ గా జ్యోతి విధులు నిర్వహిస్తూ అక్కడ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించక విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపల్ జ్యోతి ని సస్పెండ్ చేయకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు డిఇఓ, జిసిడిఓ కాలయాపన చేస్తూ తిరిగి మరల పెద్దకడుబూరు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ గా అవినీతి చేసిన ప్రిన్సిపల్ జ్యోతి ని అక్కడ నియమించి, పెద్దకడుబూరు కేజీబీవీ పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ రుక్సానను మద్దికేర కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ గా మధ్యంతర ట్రాన్సుర్లు చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో జిల్లా విద్యాశాఖ అధికారులు డీఈవో , జి సి డి ఓ లు తక్షణమే వివరణ ఇవ్వాలని, మరియు అనేకసార్లు విద్యార్థి సంఘాలుగా అవినీతి ప్రిన్సిపాల్ ల పై ఫిర్యాదులు చేసిన కాలయాపన చేస్తూ అవినీతి చేసిన ప్రిన్సిపాల్ లకు వత్తాసు పలుకుతూ కేవలం ఎంక్వయిరీల కె పరిమితమవుతూ కలయాపన చేస్తున్న డీఈఓ , జి సి డి ఓ ,ను సస్పెండ్ చేయాలని మరియు పెద్ద కడుబూరు కేజీబీవీ పాఠశాలలో గతంలో విధులు నిర్వహిస్తున్నా ప్రిన్సిపల్ రుక్సాన ని కొనసాగించి విద్యార్థుల చదువులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలుగా డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు డిమాండ్ చేశారు ,ఈ కార్యక్రమంలో రమేష్, ఆనంద్ ,అశోక్, కిట్టు తదితరులు పాల్గొన్నారు

## పోలవరం నియోజకవర్గంలో ఏడు మండలాల్లో ప్రతి మంగళవారం జనవాణి కార్యక్రమం ప్రారంభం

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి **అక్షర విజేత** :పోలవరం నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను మరింత సమీపంగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి మంగళవారం "జనవాణి కార్యక్రమం"ను ఏడు మండలాల్లో నిర్వహించనున్నట్లు పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు తెలిపారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూజనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా వినేందుకు, వెంటనే స్పందించే విధంగా జనవాణి కార్యక్రమాన్ని ప్రతి మండల కేంద్రంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు సంబంధించి చిన్నా పెద్దా ఎలాంటి సమస్య లేదా పిర్యాదు అయినా కూడా ఈ కార్యక్రమంలో స్వేచ్ఛగా ఇవ్వవచ్చని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.

## బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి **అక్షర విజేత :** సీఎం సహాయ నిధి పేదల ఆరోగ్య సంరక్షణకు పెద్ద తోడ్పాటుగా నిలుస్తోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు . ఏ విషమమైన పరిస్థితుల్లోనైనా ప్రజలకు అండగా నిలుస్తూ, వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటోందని తెలిపారు. శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 7,33,000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న కుటుంబాలు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ"ప్రజల ఆరోగ్యం అంటే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని. ఆర్థిక ఇబ్బందులు వైద్యం పొందడంలో అడ్డంకిగా మారకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం అని . ఈ నిధి ద్వారా మరెంతో మంది బాధితులు మెరుగుపడాలని ఆశిస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాపు జేఏసీ, ఆధ్వర్యంలో 23న జరిగే వన సమారాధనకు తరలి రావాలి.

కాపు జేఏసీ నేతల పిలుపు

కాపుల వన సమారాధన ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ



మంగళగిరి-**అక్షర విజేత :**కాపు జేఏసీ, కాపు జాగృతి ఆధ్వర్యంలో వడ్డేశ్వరం పరిధి గుంటూరు కాలువ గట్టు రోడ్డు నందు గల బాంబుల నాయుడు తోట నందు ఈ నెల 23 వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు జరిగే కాపు వారి కార్తీక మాస వన భోజన మహోత్సవానికి నియోజకవర్గ, రాష్ట్ర వ్యాప్తంగా కాపులంతా తరలి రావాలని కాపు జేఏసీ నేతలు పిలుపు నిచ్చారు. మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ నందు కాపు జేఏసీ, కాపు జాగృతి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న రాజేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కాపులంతా ఐక్యంగా ఈ నెల 23 న వడ్డేశ్వరంలో జరిగే వన భోజన మహోత్సవానికి తరలి రావాలని పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తను అయిన తన శ్రమను గుర్తించి ఐటి, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని కేటాయించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శంకరశెట్టి పిచ్చయ్య మాట్లాడుతూ, తాను టిడిపి ఆవిర్భావం నుంచి



పార్టీలో కొనసాగుతున్నానని తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేస్తే పదవులు వాటంతట అవే వరిస్తాయని స్పష్టం చేశారు. కాపు జేఏసీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న రాజేష్ మాట్లాడుతూ, కాపు జేఏసీ కాపు జాగృతి అధ్యక్షులు చందు జనార్ధన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 వ తేదీన వడ్డేశ్వరంలో జరిగే కాపుల వన సమారాధన కార్యక్రమానికి నియోజకవర్గ, రాష్ట్రం నలు మూలల నుంచి కాపు సోదరులందరూ, తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా మంగళగిరి నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవుల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా విన్నకోట శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్గా శంకరశెట్టి పిచ్చయ్య, మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా తిరుమల శెట్టి మురళి లకు అవకాశం కల్పించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. జనసేన పార్టీ మంగళగిరి యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని కొనియాడారు. కాపు జేఏసీ నాయకులు తోట సాంబశివరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కాపుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. కాపుల్లో మరింత ఐక్యతను పెంపొందించేందుకు వన సమారాధన వంటి కార్యక్రమాలను దోహద పడతాయని తెలిపారు.

### పలువురికి సత్కారం

ఇటీవల నూతనంగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావును సమావేశంలో కాపు జేఏసీ నాయకులు శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సమావేశానికి హాజరైన నాయకులందరినీ ఘనంగా సన్మానించారు.

### ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

23న వడ్డేశ్వరంలో జరిగే కాపు వనభోజనం మహోత్సవ ఆహ్వాన పత్రికను ఈ సమావేశంలో కాపు జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. కాపు జేఏసీ నాయకులు ఎర్రంశెట్టి రాము, చందు భావన్నారావణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్య కారులు దినోత్సవ సందర్భంగా ప్రాజెక్ట్ నీటిలోకి చిన్న ఫిష్ లను వదిలిన

ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జె నాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు అక్షర విజేత :ప్రపంచ మత్స్య దినోత్సవ సందర్భంగా మన చెరువు మన చేప కార్యక్రమంలో భాగంగా గాజులదిన్నె ప్రాజెక్టులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేప పిల్లలను వదిలారు. మత్స్య రైతుల ఉత్పత్తిదారుల సంఘానికి కొత్త కార్యాలయం నిర్మాణం కోసం రూ. 2.5 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డీడీ, ఎఇ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్, ఫిషరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు సభ్యులు, మత్స్యకారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు మంచి స్పందన నిరుద్యోగుల్లో సంతోషం



గాజువాక / విశాఖపట్నం:**అక్షర విజేత :**మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహించారు. ప్రభుత్వం సూచించిన విధంగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గణబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకొకసారి జాబ్ మేళాను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈరోజు నిర్వహించిన మేళాలో 25 కంపెనీలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు అందించాయన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా యువతకు అవసరమైన నైపుణ్యాలు, పరిశ్రమల్లో అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న మల్కాపురం పరిసరాల్లో యువత ఎక్కువగా ఉండటంతో ఈ జాబ్ మేళా వారికి ఎంతో ఉపయోగం అవుతుందని చెప్పారు. ఇటీవల విశాఖలో ఏర్పాటు చేసిన సమ్మెట్టు పెట్టుబడిదాయిలను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించిందని, పరిశ్రమలు పెరిగితే యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు సిద్ధమవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సిహెచ్ రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జి సోమేశ్, 63వ వార్డు కార్పొరేటర్ గల్లా చిన్న, కాకి పోల్ రెడ్డి, పొలిమేర శీను, బద్రీ, సర్వసిద్ధి శ్రీలక్ష్మి, ఊరుకుటి కాశీ యాదవ్ ఎదురు కృష్ణారావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మార్గశిర మాసోత్సవాల ప్రారంభం



గాజువాక / విశాఖపట్నం:**అక్షర విజేత :**పూర్ణ మార్కెట్ ఏరియాలోని కనక మహాలక్ష్మి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. వచ్చే నెల 19 వరకు ఈఉత్సవాలను నిర్వహించనున్నారు. భక్తుల రద్దీ పెరుగనున్న నేపథ్యంలో ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ అలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల సౌకర్యం, రాకపోకలు, పార్కింగ్ ఏర్పాట్లు, శానిటేషన్ వంటి అంశాలపై ఆలయ అధికారులకు పలు సూచనలు అందజేశారు.

## కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజా ధర్బార్



గంపలగూడెం **అక్షర విజేత :**శాసన సభ్యులు కొలికపూడి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేడు ప్రజా దర్బార్ కార్యక్రమము. మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమమునకు మండలములోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారువివిధ రకాల రెవెన్యూ, ,పంచాయితీ రాజ్ మరియు పలు రకాలకు చెందిన సమస్యలతో వినతి పత్రాలు అందజేసిన ప్రజలు. స్వయముగా శాసన సభ్యులు ప్రజల దగ్గర నుంచి వస్తున్న వినతి పత్రాలను స్వీకరించి సంబంధిత ఉన్నత అధికారులతో మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం చూపించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎండిఓ టీ. సరస్వతి, జడ్పిటిసి సభ్యులు కోట .శామ్యూల్, వివిధ శాఖల అధికారులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహాచలంలో మార్గశిర మాసం భక్తి సందడి



విశాఖపట్నం:గంపలగూడెం **అక్షర విజేత :**సింహాచలం దేవస్థానంలో మార్గశిర మాసం ప్రారంభంతో భక్తి శోభ నెలకొంది. వరాహ పుష్కరిణిలో పోతి పాడ్యమి పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్ధరాత్రి నుంచి వెలిగించిన దీపాలను పుష్కరిణిలో ప్రవేశపెట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులకు స్వయంపాక దానాలు సమర్పించారు. అలాగే గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆచార విధానాల ప్రకారం స్వామివారిని వాద్య బృందాల నడుమ గ్రామ తిరువీధిగా తీసుకువెళ్లారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. దేవస్థానం అధికారులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు నిబద్ధతతో పనిచేయాలి ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



ప్రత్తిపాడు ప్రతినిధి **అక్షర విజేత :** ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు నిబద్ధతతో పనిచేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి సూచించారు. ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు మమేకమై పనిచేస్తే మరింత పురోగతిని సాధించవచ్చన్నారు. అలాగే ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ నందు సమగ్ర బాల పరిరక్షణ పథకం లో భాగంగా,కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నవంబర్ నెలనందు దత్తత పై అవగాహన చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ పిల్లలను దత్తత తీసుకోవడంలో



ప్రతీ ఒక్కరూ మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. దళారులను నమ్మి మోసపోకుండా చట్టబద్ధంగా పిల్లలను దత్తత తీసుకోవాలని సూచించారు. అలాగే చట్ట వ్యతిరేకంగా దత్తత తీసుకుంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ నెల అంతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దత్తత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్య లక్ష్మి లక్ష్మణరావు,సాదే లోవ రాజు,ఎంపీడీఓ రవికుమార్ వర్మ, ఈఓలు సూర్యకుమారి,చక్రావేణి,పలువురు సర్పంచ్ లుఎంపీటీసీ సభ్యులు,వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పోలవరం లో కేంద్ర బృందం పర్యటన

### ప్రాజెక్ట్ నిర్మాణ తీరును పరిశీలించిన కేంద్ర బృందం



పోలవరం:- (అక్షర విజేత): :పోలవరం ప్రాజెక్ట్ ను శుక్రవారం కేంద్ర జల సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర జల సంఘం డిజైన్లు, పరిశోధన విభాగం ఎక్సఫిషియో సభ్యుడు ఆదిత్య శర్మ, కేంద్ర జల సంఘం చీఫ్ ఇంజనీర్ ఎస్ ఎస్ భక్షిలతో పాటు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం. రఘురాం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్ట్ లో జరుగుతున్న పనులను వారు ఆసాంతం పరిశీలించారు. వారికి జలవనరుల శాఖ ఈ ఎన్ సి కె నరసింహమూర్తి, పోలవరం ఎస్ ఈ కె రామచంద్ర రావు, క్వాలిటీ కంట్రోల్ విభాగం సిఈ కె శేషుబాబు, డీఈలు కె బాలకృష్ణ, డి . శ్రీనివాస్, ప్రేంచంద్ , ఎం ఈ ఐ ఎల్ జీఎం ఏ గంగాధర్, డిజీఎం మురళి తదితరులు పనులు జరుగుతున్న తీరును చూపించటంతో పాటు వివరాలు అందించారు. పోలవరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుంచి మొత్తం పనుల వివరాలను కేంద్ర బృందానికి జలవనరుల శాఖ, కాంట్రాక్టు సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులు వివరించారు. ఆ తరువాత వారు మోడల్ డ్యామ్ పరిశీలించారు. అక్కడ ప్రతి విభాగం గురించి అధికారులు తెలిపారు. స్పిల్ వే చేరుకున్న కేంద్ర బృందం మొత్తం పరిశీలించింది. స్పిల్ వే, గేట్లు, గేట్లను ఆపరేట్ చేసే సిలిండర్లు, పవర్ పాక్స్ మొదలైన వాటి పనితీరు గురించి వారు తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అప్ స్ట్రీమ్ కాఫర్ డాం, గ్యాప్ 1, డయాఫ్రమ్ వాల్, జల విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించారు. ప్రతి ఒక్క దగ్గర అధికారులను అడిగి పనుల వివరాలు తెలుసుకున్నారు.



## ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డిని సత్కరించిన ఎస్.పైడిపాల గిరిజన నాయకులు



(అక్షర విజేత): ,రౌతులపూడి:కాకినాడ జిల్లా అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ చైర్మన్ సోళ బొజ్జిరెడ్డి ని ఎస్ పైడిపాల గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ మేరకు సబ్ ప్లాన్ గిరిజన ప్రాంతాలను పర్యటన చేయాలని అడగగా చైర్మన్ సానుకూలంగా స్పందించారు. సబ్ ప్లాన్ ప్రాంతాలను సందర్శించి సమస్యలను పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పాలోజు వరహాలు,పి. సూరిబాబు,పి.తరుణ్,బి.నాగబాబు, పి.సాయి తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి లో పోలీసు మరియు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ అక్రమాలు, చోరీ ల నియంత్రణపై అవగాహన సదస్సు





చింతలపూడి:- (అక్షర విజేత): చింతలపూడిలో విద్యుత్ శాఖ అధికారులతో పోలీస్ అధికారులు ప్రజలకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యుత్ సబ్ స్టేషన్ల లో జరుగుతున్న ట్రాన్స్‌ఫార్మర్ అక్రమాలు మరియు చోరీ లను సమర్థవంతంగా నియంత్రించడం పై ఈ సమావేశంలో చర్చించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు,శ్రీ క్రాంతి కుమార్ గారు (చింతలపూడి ఇన్‌స్పెక్టర్) శ్రీ సతీష్ కుమార్ గారు (ఎస్.ఐ.)శ్రీ రాంబాబు నాయక్ గారు (ఎలక్ట్రికల్ డీఈ) శ్రీ వెంకయ్య గారు (ఏఈ) శ్రీ కోటేశ్వరరావు గారు (జేఈ) మరియు లైన్ మెన్‌లు. చింతలపూడి ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ట్రాన్స్ ఫార్మర్ల చోరీ అనేది ప్రభుత్వ ఆస్తి నష్టానికి, రైతులకు ఇబ్బందులకు దారి తీస్తోందని పేర్కొన్నారు. దీని నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు నిఘా మరియు పెట్రోలింగ్ సబ్ స్టేషన్లు మరియు రిమోట్ ఏరియా ట్రాన్స్ ఫార్మర్ల వద్ద నిరంతర నిఘా పెంచాలని, రాత్రిపూట జాయింట్ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం, దయల్ 112 అందించాలని కోరారు. ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ కంచెలు (ఫెన్సింగ్), సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. ఈ విషయంలో పోలీసులు, విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## ఘనంగా పితాళ్ళ మస్తాన్ రావు జన్మదినోత్సవ వేడుకలు

### పిఎంఆర్ యూత్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన విన్నకోట శ్రీనివాసరావు, పితాళ్ళ మస్తాన్ రావు

### పాత మంగళగిరిలో వృద్ధులకు అన్నదానం





మంగళగిరి (అక్షర విజేత): ప్రముఖ పారిశ్రామికవేత్త, నిర్మాణ కర్త (బిల్డర్), న్యాయవాది, టిడిపి నేత పితాళ్ళ మస్తాన్ రావు (పి ఎం ఆర్) జన్మదినోత్సవ వేడుకలను మంగళగిరిలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. పిఎంఆర్ యూత్ ఆధ్వర్యంలో ఆటో నగర్ వద్ద గల పీఈపిఎల్ ఎస్టేట్స్ కార్యాలయం నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ తిరుమల శెట్టి మురళి లు పితాళ్ళ మస్తాన్ రావు తో కలిసి ప్రారంభించారు. తొలుత అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను మస్తాన్ రావు కట్ చేశారు. కార్యక్రమానికి హాజరైన విన్నకోట శ్రీనివాసరావు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ తిరుమల శెట్టి మురళి మాట్లాడుతూ, పితాళ్ళ మస్తాన్ రావు వ్యాపార రంగంలో రాణిస్తూనే, ఆపదలో ఉన్న పేదలను ఆదుకుంటూ, ధార్మిక గుణాన్ని చాటుకుంటున్నారని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలను అనుగ్రహించాలని, పేద ప్రజల సంక్షేమార్గం మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని మనసారా కోరుకుంటున్నట్లు చెప్పారు. విన్నకోట శ్రీనివాసరావు, తిరుమల శెట్టి మురళి, రంగిశెట్టి నరేంద్ర మస్తాన్ రావు కు శాలువా కప్పి పూల బొకే అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

### వృద్ధాశ్రమంలో అన్నదానం

పితాళ్ళ మస్తాన్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆయన కుటుంబ సభ్యులు పాత మంగళగిరిలోని శ్రీకృష్ణ చైతన్య వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ టిడిపి నాయకులు రంగిశెట్టి నరేంద్ర (బాబి), చీకుల వెంకటేష్ యాదవ్, జొన్నాదుల శంకర్, పిఎంఆర్ యూత్ ప్రతినిధులు దామర్ల తారక్ నాథ్, తోట శ్యాం కుమార్, కటారి శ్రీనివాసరావు, ఉడతా రాజశేఖర్, పితాళ్ళ శ్రీనివాసరావు, పితాళ్ళ వెంకట్ కరణ్ తేజ, ఎన్ తిలక్, కార్యాలయ సిబ్బంది సయ్యద్ ఇస్మాయిల్ మల్లూరి మహేష్ తదితర అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీరు ం చేప సూపర్ హెల్తీ ఆల్కహాల్ జీరో అయితే మాత్రమే!

మద్యపానం ఆరోగ్యానికి హానికరం. ఆల్కహాలిక్ బీర్లు ప్రమాదకరం. కానీ నాన్ ఆల్కహాలిక్ బీరు( 0.0మాత్రం మంచే చేస్తుందంటున్నారు పోషకాహార నిపుణులు. ఎందుకంటే ఇందులో శరీరానికి అవసరమైన పోషకాలు ఉంటాయి. పైగా సాధారణ బీరుతో పోలిస్తే చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయినప్పటికీ -విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీంతో పాటు హాప్స్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు మెటబాలిజంని సపోర్ట్ చేసి, దీర్ఘకాలంలో బరువు నియంత్రణకు సహాయపడవచ్చు. న్యూట్రియెంట్ జర్నల పబ్లిషైన గత పరిశోధనలు కూడా నాన్ ఆల్కహాలిక్ బీరు వల్ల నష్టం లేదని తేల్చాయి.మీరు ఆందోళన చెందే విషయాల్లో 91% ఫేక్.. మీ మెదడు మిమ్మల్ని ట్రోల్ చేస్తుందంతే..!!నాన్ ఆల్కహాలిక్ బీరు తక్కువ కేలరీలను కలిగి ఉండటంతోపాటు

## మీరు ఆందోళన చెందే విషయాల్లో 91% ఫేక్

# మీ మెదడు మిమ్మల్ని ట్రోల్ చేస్తుందంతే..!!



మీకు తెలుసా? ప్రతీ రోజు, ప్రతీ వ్యక్తి ఏదో ఒక విషయంలో కంగారు పడటమో, ఏం జరుగుతుందోనని ఆందోళన చెందడమో, ఒత్తిడికి గురికావడమో కామన్. కానీ అలాంటి స్ట్రెస్ రిలేటెడ్ యాంగ్జైటీస్‌లో 85% వరకు నిజమైన అనుభవాలవల్ల కావని, అనవసరంగా ఆందోళన చెందడంవల్లనే ఏర్పడుతున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఉదాహరణకు ఒక ఐటీ సెక్టార్ ఎంప్లాయి 'బాస్ నుంచి మెసేజ్ వచ్చినట్లు నోటిఫికేషన్ కనబడగానే.. అందులో ఏముందో చూడకముందే అనవసరంగా భయపడతాడు. గత పని విధానంపట్ల ఎలా రియాక్ట్ అవుతాడోనని ఆందోళన చెందుతాడు. తీరా మెయిల్ ఓపెన్ చేసి చూస్తే.. అవతలి నుంచి 'థ్యాంక్స్ లేదా గుడ్' అని ఉంటుంది. అంటే ఇంతసేపు ఏదేదో ఊహించుకొని అనవసరంగా ఆందోళన చెందిన సదరు ఉద్యోగి రిలాక్స్ అవుతాడు. ఇలా అనేకమంది తమ జీవితంలో ముందస్తు ఆందోళనతో పడుతుంటారని నిపుణులు అంటున్నారు. బీరు ం చేప సూపర్ హెల్తీ.. ఆల్కహాల్ జీరో అయితే మాత్రమే!85% ఒత్తిడి రహితమైనవే..తలనొప్పి వస్తే చాలు.. బ్రెయిన్ ట్యూమర్ ఏమోనని అనవసరంగా ఆందోళన చెందుతారు కొందరు. చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి చూస్తారు మరికొందరు. ఇక పరీక్షల డేట్ అనౌన్స్ చేయకముందే తాము ఫెయిలవుతామేమోనని నెగెటివ్‌గా ఊహించుకుంటారు కొందరు స్టూడెంట్స్. కానీ 90% మార్కులతో పాస్ అవుతారు. లేదా ఫెయిల్ అయినప్పటికీ ఊహించినంత భయంకరం ఉండదు. అలాగే బయటకు వెళ్లిన ప్రియమైన వ్యక్తి గానీ, ఫ్రెండ్ గానీ, కుటుంబ సభ్యులు గానీ ఫోన్ ఎత్తకపోతే కూడా కొందరు కంగారు పడుతుంటారు. ఏమైంది ఇంతకీ.. యాక్సిడెంట్ అయిందా? ఎవరైనా కిడ్నాప్ చేశారా? అని లోలోన నానా రకాల డౌట్లతో ఆందోళన చెందుతారు. ఓ10 నిమిషాల తర్వాత మళ్లీ ఫోన్ చేస్తే "సారీ రా.. ఫోన్ సైలెంట్‌లో పెట్టేశా" అంటారు అవతలి వ్యక్తి. అది వినగానే అయ్యో ఏదేదో ఊహించుకొని కంగారు పడ్డానని తనకు తాను సర్దిచెప్పుకుంటారు. అనవసర ఆందోళనే కదా ఇది! అయితే ఇవన్నీ ఒత్తిడికి గురిచేస్తాయి. కానీ అలా ఒత్తిడికి గురిచేసేవేవీ 85% వరకు ప్రమాదకరమైనవేవీ కావని నిపుణులు చెబుతున్నారు.ఒక్క సిగరెట్ తాగినా.. బట్టతల ం ముసలితనం త్వరగా రావడం గ్యారంటీ! 1.4% ఆందోళనలు ఒట్టిదే..!బిహేవియర్ థెరపీ జర్నల్‌లో పబ్లిషైన పరిశోధనా వివరాల ప్రకారం.. జనరలైజ్డ్ యాంగ్జైటీ డిజార్డర్ ఉన్నవారిపై చేసిన పరిశోధనలో 91.4% ఆందోళనలు నిజం కాలేదని తేలింది. మధ్యస్థంగా 93.5% ఆలోచనలు కేవలం ఊహాజనితమే! జరిగిన కొద్ది శాతం సంఘటనల్లో కూడా 79% మంది "నేను ఊహించినంత భయంకరంగా లేదు, నేను బాగా ఎదుర్కొన్నాను" అని చెప్పారు. అంటే మన మెదడు కొన్ని విషయాల్లో ఆందోళనను, భయాన్ని ప్రేరేపించడం ద్వారా చిన్న సమస్యలను సైతం పెద్దగా భావించేలా చేస్తుంది. దీనికి కారణం మన మెదడులోని "అమిగ్డాలా" అనే భాగం. ఇది ఎప్పుడూ మనిషిని అలర్ట్‌గా ఉంచే తన పనితీరులో భాగంగా ప్రమాదాల కోసం స్కాన్ చేస్తూ ఉంటుంది. ఆదిమకాలంలో ముఖ్యంగా మనుషులు గుహల్లో నివసించే కాలంలో ఇది జీవరక్షణకు ఉపయోగపడింది. కానీ ప్రస్తుతం కొన్నిసార్లు మానసిక ఆందోళనకు దారితీస్తున్నది. "ఒకవేళ ఇలా అయితే?" అనే లూప్‌లో ఇరికిస్తుంది. నెగటివిటీ బయాస్ వల్ల చిన్న ప్రమాదాన్ని భారీగా చూపి, పాజిటివ్ అవకాశాలను మరుగుపరుస్తుంది. ఆందోళన చెందడంవల్ల "నేను సమస్యను ముందుగానే ఆలోచిస్తున్నాను కదా" అనే నియంత్రణ భ్రమష కలుగుతుంది. కానీ అది నిజంగా ఒత్తిడి హార్మోన్లను విడుదల చేసి, శరీరాన్ని అలసటకు గురిచేస్తుంది. అయినా ప్రమాదకరమేమీ కాదు. కాస్త తార్కికంగా ఆలోచించడం అలవాటు చేసుకుంటే ఇలాంటి అనవసర భయాలు, ఆందోళనలు తగ్గిపోతాయని నిపుణులు సూచిస్తున్నారు.

## బొద్దింకలుంటే.. పిల్లలకు ఆస్తమా పక్కా! 85% కేసులకు అవే కారణం



మీ ఇంట్లో, కార్యాలయాల్లో బొద్దింకల బెడద పెరిగిపోయిందా? అయితే జర జాగ్రత్త! ఎందుకంటే దీర్ఘకాలంపాటు బొద్దింకతీశ్రుషేష్ట్ర-వం% )లకు గురికావడం, ముఖ్యంగా అవి తిరుగాడుతున్న సందర్భంగా విడుదల చేసే పదార్థాలు ఊపిరి తిత్తుల అనారోగ్యానికి, అలర్జీలకు దారితీసే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నేషనల్ కో-ఆపరేటివ్ ఇన్నర్ సిటీ ఆస్తమా స్టడీ, అలాగే అలర్జీ '2016 అలర్జీ జర్నల్' రివ్యూ అధ్యయన వివరాలు సైతం ఇదే చెబుతున్నాయి.బొద్దింకలు ఎక్కువైనప్పుడు అవి ఇంటిలోపల ఇటూ ఇటూ తిరుగుతుంటాయి. ఈ సందర్భంగా వాటి ఈకలు లాలాజలం, చనిపోయిన బొద్దింకల శరీర భాగాలు, చర్మంపై ఉండే పొటలోని ప్రోటీన్స్‌వంటివి సహజంగానే గాలిలో కలిసిపోతుంటాయి. 5 మైక్రాన్ల కంటే కూడా చిన్నగా ఉండే ఈ ప్రోటీన్లు గాలి ద్వారా ముక్కు, ఊపిరితిత్తుల్లోకి సులువుగా చేరతాయి. కాబట్టి కాక్రోచ్‌లు ఉండే ప్రదేశంలో ఎక్కువసేపు గడపాల్సిన జీవనశైలి వల్ల ఆస్తమా వ్యాధి బారిన పడే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీరు ఆందోళన చెందే విషయాల్లో 91% ఫేక్.. మీ మెదడు మిమ్మల్ని ట్రోల్ చేస్తుందంతే..!!పిల్లల్లో అస్తమాకు అవే కారణంసీడీసీ, డబ్ల్యుహెచ్ఓ గణాంకాల ప్రకారం కూడా.. నగరాల్లో ఉండే పిల్లల్లో 85% అస్తమా కేసులకు బొద్దింకల నుంచి వెలువడే అలర్జెన్స్ లేదా విసర్జితాలే ప్రధాన కారణం. అమెరికాలోని 23-60% నగరాల్లోని ఇళ్లల్లో ఈ అలర్జెన్స్ ఉంటున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఒక్క బొద్దింక రోజుకి 1,000 అలర్జెన్ పార్టికల్స్‌ను విడుదల చేస్తుంది. ఇవి నెలల తరబడి గాలిలో, దుమ్ములో ఉంటాయి. 5-15 ఏండ్ల వయసుగల పిల్లల్లో బొద్దింక అలర్జీలు లేనివారితో పోలిస్తే, ఉన్నవారిలో అస్తమా హాస్పిటలైజేషన్ 3-4 రెట్లు ఎక్కువని నివేదికలు చెబుతున్నాయి. భారత్‌లోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి నగరాల్లో ఈ సమస్య కనిపిస్తోంది. లక్షణాల విషయానికి వస్తే కాక్రోచ్ అలర్జీకి గురైనవారిలో దగ్గు (ముఖ్యంగా రాత్రిపూట), శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. ముక్కు దిబ్బడ, కళ్లు ఎర్రబడటం, దురద వంటి లక్షణాలు కనిపిస్తాయి.- ఒక్క సిగరెట్ తాగినా.. బట్టతల ం ముసలితనం త్వరగా రావడం గ్యారంటీ!జాగ్రత్తలుజిబొద్దింకల నివారణకు ఇంటిని/కార్యాలయాన్ని ఎల్లప్పుడూ శుభ్రంగా, పొడిగా ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే కిచెన్, బాత్‌రూమ్‌లలో నీరు నిలువకుండా చూడాలి. పగుళ్లు, రంధ్రాలు వంటివి ఉంటే సీల్ చేయాలి. ఇంట్లో ఆహార పదార్థాలు గాలి చొరబడని డబ్బాల్లో ఉంచడం బెటర్. వారానికి ఒకసారి ఫ్లోర్, ఫర్నిచర్ కింద మాపింగ్ చేయాలి. బెడ్ షీట్స్, కర్టన్స్ వంటివి వారానికి ఒకసారి హాట్ వాటర్‌లో వాష్ చేయాలి. అయితే పెస్ట్ కంట్రోల్ (బేయిట్స్, జెల్స్) స్ప్రేల వల్ల అలర్జీ పెరిగే చాన్స్ ఉంటుంది కాబట్టి తక్కువగా ఉపయోగించాలి. ఇక ఆస్తమా ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. చలికాలంలో ఉబ్బసం తగ్గకపోతే, మీ ఇండ్లల్లో కాక్రోచ్ బెడద ఉండిఉంటే కాక్రోచ్ అలర్జీ టెస్ట్ చేయించుకోవడం బెటర్. అవసరాన్ని బట్టి డాక్టర్ల సలహాలతో అలర్జీ ఇమ్యునోథెరపీ వంటివి కూడా అలర్జీల నివారణకు ఉపయోగపడతాయి. అందం కోసం అక్రిలిక్ నెయిల్స్ ధరిస్తున్నారా? క్యాన్సర్ రిస్క్ పొంచి ఉన్నట్టే!లిగమనిక : పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. మీ అవగాహన కోసం మాత్రమే అందిస్తున్నాం. అనుమానాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు

## ఒక్క సిగరెట్ తాగినా.. బట్టతల ం ముసలితనం త్వరగా రావడం గ్యారంటీ!





ధూమపానం ఆరోగ్యానికి మంచిది కాదనే విషయం తెలిసిందే. కానీ అది జుట్టు పెరుగుదలను అడ్డుకుంటుందని, బట్టతలకు కారణం అవుతుందని మీకు తెలుసా? అధ్యయనాలు అదే చెబుతున్నాయి. సిగరెట్ తాగనివారితో పోలిస్తే.. తాగేవారిలో జుట్టు పల్చబడటం, త్వరగా రాలిపోవడం, బట్టతల రావడం ఎక్కువగా ఉంటున్నట్లు 2024 మెటా-అనాలసిస్ (%+బజ్ఞు వ్ ఖత్రీ., జీశీబతీఖ్రీ శీట జశీంఎవ్‌అఎ ఐవతీమ్ఛ్‌శ్రీశ్రీస్త్ర౦%) డేటా సహా పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. రోజుకు ఒక్క సిగరెట్ తాగినా ఆ ప్రభావం ఉంటుందని పేర్కొంటున్నాయి. ఆ వివరాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.8 అధ్యయనాల డేటాను విశ్లేషించిన మెటా ఎనాలిసిస్ ప్రకారం.. ధూమపానం చేస్తున్న పురుషుల్లో, ధూమపానం చేయని వారితో పోలిస్తే అంద్రోజెనెటిక్ అలోపీషియా(%ఛ్‌వతీఅ దీుఖ్రీ౨అవం౦%) వచ్చే ప్రమాదం 1.82 రెట్లు ఎక్కువ ప్రమాదం ఉందని గుర్తించారు. రోజుకు 10 సిగరెట్ల కంటే తక్కువ వాడినా ప్రమాదం 1.96 రెట్లు పెరుగుతున్నట్లు 500కి పైగా ధూమపానం తాగేవారిపై నిర్వహించిన మరో అధ్యయనం కూడా స్పష్టం చేసింది. ధూమపానం చేసే అలవాటు తలపైన వెంట్రుకలు లేదా జుట్టు పెరుగుదలను నేరుగా ఆపేస్తుంది. అందుకు కారణం సిగరెట్ పొగలోని విషపదార్థాలే. ఎందుకంటే ఇవి స్కాల్ప్‌కు రక్త ప్రవాహాన్ని తగ్గిస్తాయి. జుట్టు ఫాలికల్స్(వేర్లు)లోని డీఎన్ఏను దెబ్బతీస్తాయి. ఫలితంగా కొత్తగా జుట్టు పుట్టడం ఆగిపోతుంది. ఇప్పటికే ఉన్న జుట్టు కూడా బలహీనపడి రాలిపోతుంది. మరో విషయం ఏమిటంటే.. మిగిలిన జుట్టు చాలా తొందరగా తెల్లబడిపోతుంది. అధ్యయనాల ప్రకారం.. ధూమపానం చేయని వారితో పోలిస్తే, చేసేవారిలో త్వరగా జుట్టు తెల్లబడే అవకాశం 2.5 రెట్లు ఎక్కువ ఉందని నిపుణులు చెబుతున్నారు. మీరు ఆందోళన చెందే విషయాల్లో 91% ఫేక్.. మీ మెదడు మిమ్మల్ని ట్రోల్ చేస్తుందంతే..!!ధూమపానం వల్ల కలిగే ముఖ్యమైన నష్టాలులిరక్త ప్రవాహం తగ్గడం సిగరెట్ పొగలోని నికోటిన్ చర్మ వాస్కులర్‌ను సంకోచింపజేస్తుంది. స్కాల్ప్‌కు ఆక్సిజన్/పోషకాలు చేరకుండా చేస్తుంది. దీంతో ఫాలికల్స్ బలహీనపడి జుట్టు పెరుగుదల ఆగిపోతుంది అందం కోసం అక్రిలిక్ నెయిల్స్ ధరిస్తున్నారా? క్యాన్సర్ రిస్క్ పొంచి ఉన్నట్టే!లిఆక్సిడేటివ్ స్ట్రెస్ %ం% ఫ్రీ రాడికల్స్: పొగలోని 7,000ం కెమికల్స్ ఫ్రీ రాడికల్స్‌ను విడుదల చేసి, ఫాలికల్స్‌లోని కణాలను డ్యామేజ్ చేస్తాయి. ఇవి జుట్టు రాలడానికి, బ్రిటిల్‌గా మారడానికి కారణం అవుతాయి.లిడీఎన్ఏ డ్యామేజ్ %ం% సెనెసెన్స్: స్మోక్ జెనోటాక్సిన్స్ ఫాలికల్స్ డీఎన్ఏను దెబ్బతీస్తాయి. యాంటీ ప్రాటీన్/ప్రాటీన్ బ్యాలెన్స్‌ను డిస్టర్బ్ చేస్తాయి. హెయిర్ గ్రోత్ సైకిల్ డిస్రప్ట్ అవుతుంది. విశ్వసుందరిగా మిస్ మెక్సికో.. ఫాతిమా బాష్ సంచలనంమెలనిన్-ప్రొడ్యూసింగ్ సెల్స్ (మెలనోసైట్స్) డ్యామేజ్ వల్ల 30 ఏండ్లకు ముందే జుట్టు తెల్లబడిపోతుంది. స్మోకర్స్‌లో ఈ పరిస్థితి 2.5-4 రెట్లు ఎక్కువ.లిహార్మోనల్ ఇంబాలెన్స్: ధూమపానం స్త్రీ, పురుషులిద్దరికీ నష్టం చేస్తుంది. ఈస్ట్రోజెన్ తగ్గించి %ణు% (డైహైడ్రోటెస్టోస్టెరాన్) పెంచుతుంది. మహిళల్లో హైపో-ఈస్ట్రోజెనిక్ స్టేట్, పురుషుల్లో అలోపీషియాకు దారితీస్తుంది. స్మోకర్స్‌లో స్కిన్ టిష్యూ డెత్, ఇన్ఫెక్షన్ ప్రమాదం ఎక్కువ

## ఎప్పుడూ అలసటగా అనిపిస్తుందా? కారణాలు ఏంటో తెలుసుకోండి.!

చాలా మంది రాత్రి బాగా నిద్రపోయిన తర్వాత కూడా తరచుగా అలసిపోతారు. అయితే,ఇలా అలసిపోవడానికి కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..%ఇంటర్నెట్ డెస్క్: ఆధునిక జీవితంలో ఒత్తిడి, మానసిక అలసట ఎక్కువ కావడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి. బిజీ జీవనశైలి, ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగ ఒత్తిళ్లు, సామాజిక అభద్రత ఇవన్నీ మనిషిని ఒత్తిడికి గురిచేస్తాయి. నిరంతర ఒత్తిడి శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చివరికి అలసటకు దారితీస్తుంది. కొంతమందికి తగినంత నిద్రపోయిన తర్వాత అలసట తీరుతుంది. కానీ, మరికొందరూ ఎంత నిద్ర పోయినా ఎప్పుడూ అలసిపోయినట్లుగానే ఉంటారు. ఈ సమస్య అనేక ఇతర కారణాల వల్ల కూడా సంభవించవచ్చు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాలను ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ఛానల్ ఫాలో అవ్వండిఇనుము లోపంమన శరీరం ఇనుము లోపంతో ఉన్నప్పుడు, హిమోగ్లోబిన్ ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది అన్ని శరీర కణాలకు ఆక్సిజన్ సరఫరా సరిగా లేకపోవడం వల్ల మనం అలసిపోయినట్లు అనిపిస్తుంది.డీహైడ్రేషన్‌జి రీరంలో శక్తి తగ్గిపోయినప్పుడు అలసిపోయినట్లు అనిపిస్తుంది. డీహైడ్రేషన్ ఒక ప్రధాన కారణం. శరీరంలో రక్త ప్రసరణ, ఎలక్ట్రోలైట్ల కదలికకు నీరు చాలా అవసరం. నీరు లేకపోవడం వల్ల అలసట, తలనొప్పి వస్తుంది. అందువల్ల, మనం తగినంత నీరు తాగాలి.ఒత్తిడి అలసట, చిరాకుకు ఒత్తిడి అతిపెద్ద కారణం. ఒత్తిడి పరోక్షంగా మీ మొత్తం శరీరం పనితీరును దెబ్బతీస్తుంది. దీని వలన శరీరం మాత్రమే కాకుండా మీ మనస్సు కూడా ఆందోళన, నిరాశకు గురవుతుంది.మొబైల్ ఫోన్ వాడకంఈ రోజుల్లో, ప్రతి ఒక్కరూ తమ ఆఫీసులో ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్‌లో పని చేస్తారు. మొబైల్ ఫోన్ వాడకం కూడా చాలా సాధారణం. ఈ పరికరాల నుండి వెలువడే నీలి కాంతి మీ మెదడును కూడా విశ్రాంతి లేకుండా చేస్తుంది.

## అల్లం వెల్లుల్లి పేస్ట్ త్వరగా పాడవుతోందా ఈ టిప్స్ పాటిస్తే బెటర్?!

**- సింపుల్ చిట్కాలు సూచిస్తున్న నిపుణులు! - వారాల తరబడి నిల్వ**

రోజూ చేసుకొనే ఆకు కూరలు, మాంసాహార వంటకాల్లో అల్లం, వెల్లుల్లి పేస్ట్ కంపల్సరీ. అది వేయనిదే తయారీ పూర్తి కాదంటారు చాలా మంది! అయితే.. రోజూ దీన్ని తయారుచేసుకోవడం పెద్ద పని. అందుకే, చాలామంది ఎక్కువ మొత్తంలో తయారుచేసుకొని నిల్వ చేసుకుంటారు. కానీ, కొన్నిసార్లు నిల్వ చేసిన పేస్ట్ పాడైపోతూ ఉంటుంది. అందుకే ఎక్కువ రోజులు తాజాగా ఉండడానికి నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ఇలా స్టోర్? చేయాలి :తేమ తగిలితే ఎలాంటి పదార్థమైనా త్వరగా పాడైపోతుంది. అల్లం- వెల్లుల్లి పేస్ట్? కూడా అదే కోవలోకి వస్తుందంటున్నారు నిపుణులు.అందుకే, దీని తయారీలో వాడే అల్లం ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని కడిగిన తర్వాత.. పూర్తిగా ఆరబెట్టి పొడిగా మారిన తర్వాతనే మిక్సీ వేయాలని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల ఎక్కువ కాలం తాజాగా ఉంటుందని తెలియజేస్తున్నారు.అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారుచేసుకున్న తర్వాత, ఈ మిశ్రమానికి ఒకటిన్నర టేబుల్ స్పూన్ పొద్దుతిరుగుడు గింజలు లేదా పల్లీలు, టీస్పూన్ ఉప్పు కలిపి.. గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరచుకోవాలని సూచిస్తున్నారు.ఇవి సహజసిద్ధమైన ప్రిజర్వేటివ్స్?లా పనిచేసి, అల్లం వెల్లుల్ని పేస్ట్ ఎక్కువ నిల్వ ఉండేలా చేస్తాయని వివరిస్తున్నారు.జిప్‌లాక్ బ్యాగ్‌లో వేసి రిఫ్రిజిరేటర్‌లో భద్రపరిచినా కూడా ఎక్కువ రోజులు తాజాగా ఉంటుందని సలహా ఇస్తున్నారు. అయితే, దీనికి ఎలాంటి రంధ్రాలు, లీకేజీలు లేకుండా చూసుకోవడం తప్పనిసరి.ఇంట్లో కూడా కాలుష్యంతో ఇబ్బందిపడుతున్నారా? - ఈ టిప్స్? పాటిస్తే బెటర్? అంటున్న నిపుణులు!గాలి చొరబడని సీసాలో :కొన్ని సందర్భాల్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ పై లేయర్ పసుపు లేదా ఆకుపచ్చ రంగులోకి మారడం చూస్తుంటాం. ఇలా రంగు మారితే అది పాడవుతోందని సంకేతమంటున్నారు నిపుణులు.ఇలా జరగకుండా ఈ పేస్ట్‌లో టీస్పూన్ నిమ్మరసం

## పోగు బంధం.. ఆత్మనాదం.. పడావుపడ్డ ఆశ తిరిగి ప్రాణం పోసుకుంటున్నది!



పడావుపడ్డ ఆశ తిరిగి ప్రాణం పోసుకుంటున్నది. మూగబోయిన కటక్.. కటక్.. కటక్%ౌ% కటక్‌మనే శబ్దనాదాలు మళ్లీ చెవుల్లో మారుమోగుతున్నాయి. షిఫ్టుల వారీగా తనను తాను మలుచుకునే కాలం వరంగల్‌కు చేరువ అవుతుందనే నమ్మిక జీవం పోసుకుంటున్నది. సరిగ్గా ఎనిమిదేళ్ల కిందట బొగ్గనాల బోడుగా%ౌ% బల్లపరపు మైదానంగా కనిపించిన నేలను ఇప్పుడు చూస్తే ఎగిరి గంతేయాలనిపించేలా మారిపోయింది. తెలంగాణ ఉద్యమ కాలంలో కేసీఆర్ చేసిన ప్రసంగాలు వరంగల్‌ను మండించాయి. ఆజం జాహీ మిల్లు స్థానంలో పడుగూ పేకలు మళ్లీ కళగా జీవం పోసుకుంటాయా? అన్న అనుమానం ఉండేది. కానీ, ఇప్పుడా అనుమానం అక్కర్లేదు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సంస్థలు%ౌ% వస్త్ర పరిశ్రమకు కొండగుర్తుగా నిలిచే సంస్థలు టీవీగా ముస్తాబు అవ్వడాన్ని చూసి.. తెలంగాణతో 'పోగు' బంధం బలపడుతుందన్న విశ్వాసం కలుగుతున్నది. వరంగల్ అంటే ఒకప్పుడు ఆజం జాహీ మిల్లు. పదివేల మందికి ఉపాధిని కల్పించిన మిల్లు మాత్రమే కాదది. వరంగల్, హన్మకొండ పట్టణాలకు విద్యుత్ వెలుగులను ప్రసాదించి, ప్రగతిపూల గంధాలను వెదజల్లిన నెలవు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలకుల పుణ్యమా అని ఆ మిల్లు, మిల్లు భూములు అన్యాక్రాంతం... అగ్గిపాలయ్యాయి. నెత్తురు మరిగి నినదించిన రెక్కలను ఉమ్మడిపాలకులు కర్కశంగా విరిచేశారు. నినదించే గొంతులను కనిపించకుండా చేశారు. చీరెను నేసి అగ్గిపెట్టెలో పెట్టిన నేతన్నల నేర్పరితనం బతుకుజీవుడా అని దేశం బాట పట్టింది. కానీ, 'కేసీఆర్ సర్కార్ ఎనిమిదేండ్లనాడు వేసిన పునాది రాయిమీద వస్త్ర పరిశ్రమలు పడుగూ పేకలై జమిలీగా అల్లుకుపోతున్నవైనం అబ్బురమనిపిస్తున్నది. ఇంతలో మా ఊరు ఇంతలా పెరిగిపోతదని అనుకోలేదు' అని శాయంపేట, చింతలపల్లి వాసులే కాదు యావత్ తెలంగాణే అచ్చెరువొందుతున్నది. ఇప్పటి ప్రభుత్వమూ ఆ కలను సాకారం చేయడం కోసం కేసీఆర్‌లా పరితపిస్తే నేతన్న ఇంకెంత మురిసిపోతాడో%ౌ%! వరంగల్ జిల్లా సంగెం, గీసుగొండ మండలాల్లోని చింతలపల్లి, శాయంపేట గ్రామాల్లో చింతపల్లి రైల్వేస్టేషన్‌కు అటూ ఇటూ 1357 ఎకరాల సువిశాల స్థలంలో 'ఫాం టు ఫ్యాబ్రిక్' నినాదంతో సరికొత్త వస్త్రనగరికి 2017 అక్టోబర్ 22వ తేదీనాడు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ భూమిపూజ చేశారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌గా దీనికి నామకరణం చేశారు. భూమి పూజ చేసిన్నాడే దక్షిణ కొరియాకు చెందిన యంగ్‌వన్, ది స్వయంవర్ గ్రూప్, గోకుల్‌దాస్ ఇమేజెస్, సూర్యవంశీ స్పిన్నింగ్ మిల్స్, సూర్యోదయ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్, నందన్ డెనిమ్, షాహీ ఎక్స్‌పోర్ట్, జేకోట్ ఇండస్ట్రీస్ సహా దాదాపు రూ.3020 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. ఇందులో యంగ్‌వన్ అనే సంస్థదే దాదాపు రూ.1000 కోట్ల పెట్టుబడి. ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ ఒక హెలికాప్టర్‌లో వస్తే యంగ్‌వన్ సహా పలు కంపెనీల ప్రతినిధులు రెండు హెలిక్యాప్టర్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో దిగారు. తెలంగాణ ప్రజలకు పారిశ్రామిక విశ్వాసాన్ని కల్పించారు. అన్నట్టుగానే మెగాటెక్స్‌టైల్ పార్క్‌లో పరిశ్రమల స్థాపన, ఆయా సంస్థలు ఉత్పత్తిని ప్రారంభించేందుకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం. 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, అంతర్గత రోడ్లు, విద్యుత్ సౌకర్యం లాంటి అనేక వసతులను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం గణేశా, గణేశా ఇన్ఫోటెక్, యంగ్‌వన్, కిటెక్స్ సంస్థలు తమతమ యూనిట్లను కొనసాగిస్తున్నాయి. గణేశా ఇప్పటికే ఎగుమతులు ప్రారంభించగా కిటెక్, యంగ్‌వన్ వివిధ యూనిట్ల ఉత్పత్తులను ప్రారంభించాయి. పై రెండు మండలాల్లోని గ్రామాలవారే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారికీ ఉపాధి దొరుకుతున్నది. ఆయా సంస్థలు నిర్వహించే ప్రత్యేక బస్సులతోపాటు ఆర్టీసీ, అందుబాటులో ఉన్న ఆటోలు పనివేళలకు అనుగుణంగా మెగాటెక్స్‌టైల్ బాటపడుతున్నాయి.

### కిటెక్స్ వచ్చిందిలా?

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ముందుచూపుతో తీసుకున్న నిర్ణయంతోపాటు కేటీఆర్ చూపిన ప్రత్యేకంగా చొరవ చూపకపోతే తమ కార్యకలాపాలను వరంగల్‌లో ప్రారంభించేవాళ్లం కాదని కిటెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ సాబు ఎం. జాకబ్ కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్క్‌లో యూనిట్ శంకుస్థాపన (2022 మే, 7) సందర్భంగా అంతకుముందు సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో హైదరాబాద్‌లో చెప్పారు. నిజానికి కిటెక్స్ గ్రూప్ కొచ్చిలో రూ.3,500 కోట్లతో మెగా ప్రాజెక్టును స్థాపించేందుకు 2020 జనవరిలో కేరళ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్నది. అయితే, ఆ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించకపోవటం వల్ల ఆ పెట్టుబడిని ఇతర రాష్ట్రాలకు తరలిస్తామని కిటెక్స్ 2021 జులైలో ప్రకటించింది. దీంతో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని దాదాపు 12 రాష్ట్ర ప్రభుత్వాలు కిటెక్స్ యాజమాన్యాన్ని సంప్రదించాయి. కేరళ నుంచి కిటెక్స్ కంపెనీ తమ పెట్టుబడులు ఉపసంహరించుకుంటున్నదనే విషయం తెలియగానే ఆ సంస్థ ఎండీ జాకబ్‌తో నాటి పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ సంప్రదింపులు జరిపారు. 2021 జూలై 9న హైదరాబాద్‌కు ఆహ్వానించారు. ఐటీసీ కాకతీయ హోటల్లో కేటీఆర్ సమావేశమై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో నిపుణులైన మానవ వనరులు, టెక్స్‌టైల్ రంగ అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న కృషి, రాష్ట్రంలో సాగవుతున్న నాణ్యమైన పత్తి తదితర అంశాలను వారికి వివరించారు. కంపెనీ ప్రతిపాదిస్తున్న పెట్టుబడికి టీఎస్- ఐపాస్ నిబంధనల ప్రకారం మెగా ప్రాజెక్ట్ హోదా లభిస్తుందని, దానికి తగినట్టుగానే రాయితీలు, ప్రభుత్వ సహకారం ఉంటుందనీ వివరించారు. ఈ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో మాత్రమే కాకుండా వరంగల్ క్షేత్రస్థాయిలో 'కాకతీయ మెగా టెక్స్‌టైల్ పారులో కేసీఆర్ ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని కోరారు. అన్నీ సక్రమంగా ఉన్నాయనుకుంటేనే పెట్టుబడులు పెట్టండని కిటెక్స్ బృందాన్ని వరంగల్‌కు పంపించారు కేటీఆర్. ఆయన సూచనకు అనుగుణంగా ఆ బృందం టెక్స్‌టైల్‌పార్క్‌ను పరిశీలించింది. హైదరాబాద్‌కు చేరుకోగానే.. నేరుగా ప్రగతిభవన్‌కు వెళ్లింది. నాడు కేసీఆర్ ప్రభుత్వం చూపిన చొరవ.. శ్రద్ధకు కిటెక్స్ బృందం ఫిదా అయింది. తాము పెట్టుబడులు పెడతామని ప్రకటించింది.

#### కిడ్స్‌వేర్ రంగంలో టాప్ కిటెక్స్

కిడ్స్‌వేర్ తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద కంపెనీగా కిటెక్స్‌కు పేరున్నది. 50 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర ఈ కంపెనీ సొంతం. కేరళకు చెందిన ఎంసీ జాకబ్ 1968లో ఎర్నాకులం జిల్లా కిజకంబళంలో 'అన్నా కిటెక్స్ గ్రూప్'ను స్థాపించారు. అల్యూమినియం ఉత్పత్తులతో ప్రారంభమై మసాలాలు, టెక్స్‌టైల్స్, సూల్, ట్రావెల్ బ్యాగ్స్ తదితర రంగాల్లోకి విస్తరించిన ఈ సంస్థ 1992లో ఎంసీ జాకబ్ కుమారుడు సాబు ఎం జాకబ్ 'కిటెక్స్ గార్మెంట్స్'ను స్థాపించారు. 'లిటిల్‌స్టార్' బ్రాండ్ పేరుతో చిన్న పిల్లల దుస్తులను తయారు చేస్తున్నది. కంపెనీ ఉత్పత్తుల్లో 90 శాతం అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇదీ కిటెక్స్ ప్రయాణం ఒప్పందం: 2021 సెప్టెంబర్ 18 వరంగల్ యూనిట్ శంకుస్థాపన: కాకతీయ మెగా టెక్స్‌టైల్‌పార్క్, 2022

#### యంగ్‌వన్‌మేడిన్ తెలంగాణ

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో యూనిట్ నెలకొల్పిన దక్షిణ కొరియాకు చెందిన వస్త్ర పరిశ్రమ యంగ్‌వన్ ఉత్పత్తి ఇప్పటికే ప్రారంభమైంది. ప్రపంచ వ్యాప్తంగా 17 దేశాల్లో వస్త్ర తయారీలో దాదాపు 90 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నది. టైక్స్‌టైల్ పార్క్‌కు కేసీఆర్ ప్రభుత్వం భూమి పూజ చేసిన్నాడే ఒప్పందం కుదుర్చుకొని తన 8 యూనిట్లను ప్రారంభించేందుకు ముందుకొచ్చింది. యంగ్‌వన్ సంస్థ పురుషులు, మహిళలు, యువకులు, పిల్లలకు రంగురంగుల టీ-షర్ట్స్, జాకెట్స్, స్వెట్లర్స్ ప్రత్యేకించి ప్రపంచ ఆటగాళ్లను సైతం విశేషంగా ఆకర్షించే నాణ్యమైన ఉత్పత్తులను రూపొందించనున్నది. అయితే, ప్రస్తుతం ఈ యూనిట్‌లో తయారవుతున్న టీషర్ట్స్ ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్క్‌లో మొత్తం 8 ప్రాజెక్టులు నిర్మించాల్సి ఉండగా తొలిదశలో ఇప్పటి వరకు 25 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఆరు భవనాల నిర్మాణం శరవేగంగా సాగుతున్నది. ప్రస్తుతం ప్రతీనెలా రూ.కోటి విలువైన 15 వేల టీషర్ట్స్‌ను తయారు చేస్తున్నారు. ప్రతీ టీషర్ట్ మీద 'మేడిన్ తెలంగాణ' అన్న ట్యాగ్‌లైన్ ఉండటం విశేషం. 2017న నాటి కేసీఆర్ ప్రభుత్వంతో యంగ్‌వన్ సంస్థ పార్క్‌లో దాదాపు 300 ఎకరాల స్థలంలో పరిశ్రమ నెలకొల్పేందుకు వాగ్దానం చేసింది. 2029 నాటికి ఈ సంస్థ తన అన్ని యూనిట్లలోనూ ఉత్పత్తులను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. వరంగల్, హుజూరాబాద్, సంగెం, గీసుగొండ, నర్సంపేట మొదలైన ప్రాంతాల నుంచి యువత యంగ్‌వన్‌లో పనిచేస్తున్నారు. ఇందులో సింహభాగం పట్టభద్రులైన మహిళలతోపాటు సాధారణ అక్షరజ్ఞానం ఉన్నవారూ ఉపాధిని పొందుతున్నారు. కార్మిక శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయా పరిశ్రమల్లో పనిచేసేవారికి వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పిస్తున్నారని అందులో పనిచేస్తున్న వారు పేర్కొన్నారు.

#### రెండు గణేశా యూనిట్లు

గణేష్ గ్రూప్ సంస్థలైన గణేశా ఎకోపెట్, గణేశా ఎకోటెక్ అనే రెండు యూనిట్లలో ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించింది. రూ. 300 కోట్లతో గణేష్ ఎకోపెట్ పరిశ్రమ రీసైకిల్ ఫిలమెంట్ నూలు, రీసైకిల్ పాలిస్టర్ చిప్‌లను తయారు చేస్తున్నది. అలాగే రూ. 250 కోట్ల గణేష్ ఎకోటెక్ పరిశ్రమ పెట్‌ఫ్లేక్స్, పాలీప్రొఫైలిన్ ఫైబర్‌లను తయారు చేస్తుంది. ఈ రెండు యూనిట్ల ద్వారా దాదాపు 750 మందికి ఉపాధి లభిస్తున్నది.

### ఆజం జాహి మిల్లును కొల్లగొట్టిన కాంగ్రెస్

1932లో వరంగల్‌లో ఆజం జాహీ మిల్లు కోసం నిజాం ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. మిల్లు నిర్మాణానికి వరంగల్ రైల్వేస్టేషన్ దగ్గర 202 ఎకరాల స్థలం కేటాయించింది. నిజాం ప్రభుత్వం అధీనంలో ఉండే ఇండస్ట్రీయల్ ట్రస్ట్ ఫండ్ నుంచి నిధులు కేటాయించింది. 1934 జులైలో ఆజం జాహీ మిల్లు తన ఉత్పత్తులను ప్రారంభించింది. 416 లూమ్స్‌తో ప్రారంభమైన మిల్లు దశలవారీగా విస్తరించింది. 1929 నుంచి వరంగల్‌లో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించాలని సర్వే పనులు జరిగినా కారణాంతరాల వల్ల సాగలేదు.

## ట్రోలింగ్‌కి లొంగకండి..!



మహిళల సొంత ఇంటికల పై ఓ యువ రచయిత్రి తన అభిప్రాయం వెల్లడిస్తే ఆమెపై విపరీతమైన ట్రోలింగ్. సొంత ఇల్లు అమరిందని ఓ గృహిణి సంతోషం వ్యక్తం చేస్తే ఓ రాజకీయ పార్టీకి అనుకూలమని ట్రోలింగ్ ఆమె ఆత్మహత్యకు దారి తీసింది. చెన్నైలో చిన్నారి మొదటి అంతస్తు కిటికీ నుంచి జారిపడితే ఆ తల్లి ఏమరుపాటుగా ఉందన్న ట్రోలింగ్. దాని దెబ్బకు ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా ఆన్‌లైన్లో ట్రోలింగ్ అనేది ఎంతో మందిని ఇబ్బంది పెడుతున్నది. ట్రోల్‌కి గురైన వారు మానసిక కుంగుబాటు గురైన సందర్భాలు ఉన్నాయి. అసలు పనిగట్టుకొని ఇలా ట్రోలింగ్ చేసే వారి మానసిక పరిస్థితి ఎలా ఉంటుంది? ఈ మాటల దాడిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకుందాం. సా మాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ కేవలం మాటల దాడి కాదు, దీని వెనుక లోతైన మానసిక అంశాలు ఉన్నాయి. ఆన్‌లైన్ ట్రోలింగ్ మనల్ని ఎంతగా బాధించినా, దాన్ని అర్థం చేసుకొని, సమర్థంగా ఎదుర్కోవడం చాలా ముఖ్యం.

### ట్రోలింగ్ అంటే..

ఇటీవలి కాలంలో సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికలలో అత్యంత సాధారణంగా మారిన ఒక ప్రతికూల అంశం ట్రోలింగ్. ఇతరులను రెచ్చగొట్టడం, అవమానించడం, ఉద్దేశపూర్వకంగా విపరీతమైన కోపాన్ని, గందరగోళాన్ని సృష్టించడమే ట్రోలింగ్. చాలామందికి ఇది మానసిక ఆందోళనను కలిగిస్తుంది.

ట్రోలింగ్ వెనుక మనస్తత్వం..

ట్రోలింగ్ చేసే వ్యక్తులు తమ అనామకత అంటే, తమ గుర్తింపు తెలియకుండా.. తెరచాటున దాగి ఉంటారు. నిజ జీవితంలో వారు తమ ప్రవర్తనకు బాధ్యత వహించాల్సి వస్తుంది. కానీ, ఆన్‌లైన్‌లో వారికి ఆ భయం ఉండదు. దీనిని 'డిజిన్హిబిషన్ ఎఫెక్ట్" అంటారు. ట్రోలింగ్ చేసే వారి మానసిక స్థితి సాధారణంగా ఉండదు. వారిలో ఉన్న మానసిక అవలక్షణాల కారణంగానే వారు ట్రోలర్‌గా మారుతారు.

**శాడిజం:** ఇతరులను బాధ పెట్టడం ద్వారా, వారి ఆందోళనను చూసి ఆనందించే మనస్తత్వం. ట్రోలింగ్ చేసే వ్యక్తులలో ఇది ఒక బలమైన ప్రేరణ.

**మాకియవెల్లియనిజం:** ఇతరులను తమ స్వార్థ ప్రయోజనాల కోసం మోసం చేయడం లేదా తారుమారు చేయడం.

**నార్సిసిజం:** తమ గురించి తామే గొప్పగా అనుకోవడం, అధికారాన్ని కోరుకోవడం. ట్రోలింగ్ ద్వారా ఇతరుల దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నించడం.

**సైకోపతి:** సహానుభూతి లేకపోవడం, ఇతరుల పట్ల శ్రద్ధ చూపకపోవడం. నిజ జీవితంలో శక్తి లేని వారు, లేదా నిరాశలో ఉన్నవారు ఆన్‌లైన్‌లో తమ అధికారాన్ని నిరూపించుకోవడానికి ట్రోలింగ్‌ను ఒక సాధనంగా ఉపయోగించుకోవచ్చు.

### ఎదుర్కోవడం ఎలా?

ట్రోలింగ్ బాధితులు తీవ్రమైన ఆందోళన, నిరాశ, ఆత్మగౌరవం తగ్గడం వంటి మానసిక సమస్యలను ఎదుర్కొంటారు. అటువంటి పరిస్థితుల్లో ట్రోలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కొన్ని పద్ధతులు పాటించాలి.

1. స్పందించొద్దు ట్రోలర్‌కు మీరు ఇవ్వగలిగే అతిపెద్ద శిక్ష నిశ్శబ్దం. వారు కోరుకునేది మీ ప్రతిస్పందన. మీరు కోపంగా లేదా బాధగా స్పందించినప్పుడు, వారు విజయం సాధించినట్లు భావిస్తారు. ట్రోలర్‌ను విస్మరించడం లేదా బ్లాక్ చేయడం ఉత్తమ పరిష్కారం.

2. వ్యక్తిగతంగా వద్దు మీరు బాగా తెలుసు కాబట్టి ట్రోలర్లు మీపై దాడి చేస్తున్నారని భావించొద్దు. వాళ్లు చేసే ట్రోలింగ్ ఆ వ్యక్తి మనస్తత్వం, నిరాశల గురించి తెలియజేస్తుంది! మీ గురించి కాదు. మీరు ఎదుర్కొనే ప్రతికూల వ్యాఖ్యలు వారి సమస్యలే తప్ప, మీ లోపాలు కాదు.

3. సెక్యూర్డ్ సెట్టింగ్స్ మీరు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్న భద్రతా సాధనాలను ఉపయోగించండి. ట్రోలింగ్ చేసే ఖాతాలను ప్లాట్‌ఫామ్ నిర్వాహకులకు నివేదించండి. మీ పోస్ట్‌లపై ఎవరు కామెంట్లు చేయవచ్చో పరిమితం చేయండి. ట్రోలింగ్ చేసే వారిని వెంటనే బ్లాక్ చేయండి.

4. యూజ్ నెట్‌వర్క్ మీరు ట్రోలింగ్‌కు గురైనప్పుడు, దానిని మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో పంచుకోండి. మీ గురించి శ్రద్ధ వహించే వ్యక్తులతో మాట్లాడటంతో మీరు ఒంటరిగా లేరనే భావన కలుగుతుంది. మానసిక బలం లభిస్తుంది.

5. డిజిటల్ డిటాక్స్ ట్రోలింగ్ ఒత్తిడిని పెంచినప్పుడు కొన్ని రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండండి. మీ మానసిక ఆరోగ్యాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. ప్రకృతిలో గడపడం, హాబీలను కొనసాగించడం లాంటి పనుల ద్వారా దృష్టిని మళ్లించండి. ఆన్‌లైన్ ప్రపంచం ఎంత గొప్పదో, అంత ప్రమాదకరమైనది కూడా. ట్రోలింగ్‌ను అర్థం చేసుకుని వారి దురుద్దేశపూర్వక చర్యలకు లొంగిపోకుండా, మన మానసిక ప్రశాంతతను కాపాడుకోవడం ముఖ్యం. ట్రోలర్ల శక్తిని తగ్గించే అతిపెద్ద ఆయుధం మీరు సంయమనం పాటించడం. మీ ఆన్‌లైన్ అనుభవాన్ని సానుకూలంగా ఉంచుకోవడానికి కృషి చేయండి. అడ్డమైన వాగుడును పట్టించుకోకండి.

## యూకలిప్టస్ మొక్క ఆకులు, నూనెను ఇలా ఉపయోగించండి.. అనేక లాభాలు కలుగుతాయి..!



రహదారుల పక్కన మనకు కొన్ని చోట్ల యూకలిప్టస్ చెట్లు కనిపిస్తుంటాయి. వీటినే నీలగిరి చెట్లు అంటారు. వీటిని చాలా మంది చూసే ఉంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం ఈ చెట్టు ఆకుల్లో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. నీలగిరి ఆకులను ఎండబెట్టి దాంతో నూనె తీస్తారు. దీన్నే నీలగిరి తైలం అంటారు. ఇది అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పలు రకాల ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. నీలగిరి తైలం వల్ల పలు రకాల వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నీలగిరి తైలం శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఆస్తమా, సైనస్ ఉన్నవారికి ఈ తైలం ఎంతో మేలు చేస్తుంది.

### ఆస్తమా, సైనస్ ఉంటే..

ఆస్తమా, సైనస్ ఉన్నవారు యూకలిప్టస్ ఆయిల్‌ను వేడి నీటిలో వేసి అనంతరం వచ్చే ఆవిరిని బాగా వాసన పీల్చాలి. దీంతో కఫం కరిగిపోతుంది. గొంతు, ఊపిరితిత్తులు, ముక్కు, శ్వాస నాళాల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దీని వల్ల గాలి సరిగ్గా లభిస్తుంది. ఊపిరి పీల్చుకోవడం తేలికవుతుంది. అలాగే ఆస్తమా, సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. నోటి సమస్యలకు కూడా ఈ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. యూకలిప్టస్ ఆయిల్‌ను టూత్ పేస్ట్‌ల తయారీలోనూ ఉపయోగిస్తారు. ఇది నోటి దుర్వాసనను తగ్గిస్తుంది. దంతాలు, చిగుళ్లను దృఢంగా ఆరోగ్యంగా ఉంచుతుంది. దంతాలు, చిగుళ్ల సమస్యలు ఉన్నవారు కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను తీసుకుని నీటిలో వేసి కలిపి ఆ నీటిని నోట్లో పోసుకుని బాగా పుక్కిలించాలి. దీంతో ఆయా సమస్యలు తగ్గిపోతాయి. యూకలిప్టస్ ఆయిల్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల యూకలిప్టస్ ఆయిల్ కలిపిన నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలిస్తుంటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

### దోమలను తరిమేందుకు..

యూకలిప్టస్ ఆయిల్‌ను ఉపయోగించడం వల్ల ఛాతి, గొంతు సమస్యలు తగ్గుతాయి. ఈ ఆయిల్‌ను కొద్దిగా తీసుకుని ఛాతి, గొంతుకు రాసి మర్దనా చేయాలి. దీని వల్ల గొంతు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు తగ్గిపోతాయి. యూకలిప్టస్ ఆయిల్‌ను తరచూ వాసన చూస్తున్నా కూడా జలుబు, ముక్కు దిబ్బడ నుంచి బయట పడవచ్చు. ఈ ఆయిల్ దోమలను తరిమికొట్టే మస్కిటో రీపెల్లెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఈ ఆయిల్‌ను తీసుకుని నీటితో కలిపి ఒక బాటిల్ లో పోసి దోమలు ఉండే చోట స్ప్రే చేస్తుండాలి. దీంతో దోమలు పారిపోతాయి. యూకలిప్టస్ ఆయిల్ ఆకులు కూడా మనకు ఉపయోగపడతాయి. ఈ ఆకులను పేస్ట్‌లా చేసి రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. ఇన్ఫెక్షన్ అవకుండా చూసుకోవచ్చు.

### కీళ్లు, మోకాళ్ల నొప్పులకు..

కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు యూకలిప్టస్ ఆయిల్‌ను వాడుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ నూనెతో మర్దనా చేస్తే కీళ్లు, మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి. ఈ ఆయిల్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక ఈ నూనెతో తరచూ మర్దనా చేస్తుంటే నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. యూకలిప్టస్ మొక్క ఆకులను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే ఆవిరిని వాసన పీలుస్తున్నా కూడా శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. యూకలిప్టస్ ఆకులను మరిగించిన నీళ్లతో స్నానం చేస్తే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఒళ్లు నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఈ ఆకులు, నూనె మనకు ఎంతో మేలు చేస్తాయి.

## డేటింగ్‌లో చీటింగ్.. ఈగో స్క్రోలింగ్!

కాస్త బోర్‌గా ఫీలైనా.. రాత్రి ఒంటరిగా ఉన్నా.. తెలియకుండానే మన వేళ్లు ఫోన్‌లో యాప్‌ల వైపే వెళ్తాయి. అందులోనూ డేటింగ్ యాప్‌లపై పడుతుంటారు చాలామంది. చక్కగా ప్రొఫైల్ క్రియేట్ చేసి.. స్క్రోల్ చేస్తూ ఉంటారు. నచ్చిన ప్రొఫైల్ కంటపడితే కుడివైపు.. లేదంటే ఎడమవైపు స్వైప్ చేస్తుంటారు. మనకు ఎవరైనా, మనం మరెవరికైనా మ్యాచ్ అయ్యామా చిన్న హ్యాపీ ఫీలింగ్ కలుగుతుంది. ఇంతవరకు బాగానే ఉంది! కానీ, డేటింగ్ యాప్ ట్రెండ్‌లో ఇప్పుడు కొత్త పోకడ పొద్దుపొడిచింది. ప్రొఫైల్‌ని మ్యాచ్ చేస్తారు కానీ, మాట్లాడటానికి ఆసక్తి చూపరన్నమాట! ఈ కొత్త అలవాటుకు 'ఈగో స్క్రోలింగ్' అని నామకరణం చేశారు. డేటింగ్ యాప్స్‌లో మన విలువ ఎప్పుడూ పూర్తిగా కనిపించదు. మనలో ఉన్న మంచి గుణాలన్నీ డిజిటల్ ప్రపంచంలో ఎప్పుడూ చూపించలేం. సో.. వీటి ప్రభావం నుంచి బయటపడేందుకు నిజ జీవితంలో స్నేహితులతో ఎక్కువగా గడపండి. డిజిటల్ డేటింగ్‌కు వీలైనంత దూరం పాటించండి. కొంతమంది రియల్ లైఫ్‌లో ఎలాగైతే చాటు, మాటు వ్యవహారాలు చేస్తుంటారో.. అలాంటి వాళ్లే డేటింగ్ యాప్‌లో దోబూచులాడుతున్నారు. ఈగో స్క్రోలింగ్ చేస్తూ.. టైమ్ పాస్ చేస్తున్నారట. ఇది కనెక్షన్ కోసం కాదు. వాళ్ల ఈగో సాటిస్ఫ్యాక్షన్



కోసం!! ఈ మధ్య యూజర్స్‌లో కొందరు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడానికి మాత్రమే డేటింగ్ యాప్స్ జోలికి వస్తున్నారట. వీళ్ల నిజంగా డేటింగ్‌కు వెళ్లాలని అనుకోరు. కేవలం వాళ్ల డిమాండ్ నిరూపించుకోవడానికే స్క్రోలింగ్, స్వైప్ చేస్తుంటారు. ఇందులో ఏం ఇబ్బంది ఉంది అనుకున్నా.. దీనివల్ల ఇతరులకు చాలా సమస్యలు



తలెత్తుతున్నాయట! ఈగో స్క్రోలింగ్ చేసేవారు తమ వల్ల ఎవరికీ ఇబ్బంది లేదని భావిస్తూ ఉంటారు. కానీ, దీనివల్ల నిజమైన కనెక్షన్ కోసం ఎదురుచూస్తున్న వారికి చాలా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని నిపుణుల మాట. మ్యాచ్ అవుతున్నవారు చాలామందే ఉన్నా.. ఎవరూ తనతో మాట కలపకపోవడంతో తమ ప్రొఫైల్‌ని ఎవరూ పట్టించుకోవడం లేదనే ఒత్తిడికి గురవుతారట. కొందరైతే ఆత్మవిశ్వాసం సన్నగిల్లి నిరాశలో కూరుకుపోతున్నారట. కొందరు సరదా కోసం, ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఇలా ఈగో స్క్రోలింగ్ చేస్తుంటారు. అవతలి వ్యక్తి గురించి తెలుసుకోవాలనే ఆసక్తి వారికి ఏమాత్రం ఉండదు. మీరూ ఈ కోవకు చెందిన వ్యక్తే అయితే.. మీ వల్ల ఇతరులు ఇబ్బందిపడుతున్నారని గుర్తెరగాలి. మీకు నిజంగా అవసరం అనిపిస్తేనే డేటింగ్ యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. నిజంగా డేటింగ్ కోరుకున్నట్లయితే.. మీకు సూటబుల్ మ్యాచ్‌తో

**కనెక్ట్ అవ్వాలి. అంతేకాని, అవతలి వ్యక్తి భావోద్వేగాలతో ఆటలాడొద్దు.**

డేటింగ్ యాప్‌లలో మీకంటూ సరిహద్దులు పెట్టుకోవాలి. డేటింగ్ ఎంతవరకు అన్నదానిపై స్పష్టత కలిగి ఉండాలి. మీకు నిజంగా మ్యాచ్ అయ్యేవారుంటే మాట కలపాలి. అంతేకానీ, మాట్లాడేసి.. చాటుగా మాటేస్తానంటే కుదరదు! ఒక్కోసారి కొందరు ఇలా మాట్లాడేసి%ౌ% అలా పలకరించడం మానేస్తారు!! ఇలాంటి సందర్భాల్లో మనసు బాగా అలసిపోతుంది. దీన్నే డిజిటల్ ఎమోషనల్ బర్నవుట్ అంటారు.



## పాన్ ఇండియా 'సుడిగాడు'లో యానిమల్...!

అల్లరి నరేష్ హీరోగా రూపొందిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గత రెండు వారాలుగా అల్లరి నరేష్ ఈ సినిమా ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా విడుదలై, ప్రమోషన్ కార్యక్రమాలు పూర్తి అయిన తర్వాత వచ్చే వారం నుంచి కొత్త సినిమా షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లుగా నరేష్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. కామెడీ సినిమాల కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు అల్లరి నరేష్ ఈ సినిమాతో థ్రిల్ చేసేందుకు వచ్చాడు. 12ఎ రైల్వే కాలనీ సినిమా హర్రర్ థ్రిల్లర్ అంటూ మొదటి నుంచి చెబుతూ వచ్చారు. పొలిమేర వంటి విభిన్న చిత్రాలను ప్రేక్షకులకు అందించిన అనిల్ రాసిన కథతో ఈ సినిమా రూపొందింది. నాని కాసర్గడ్డ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించడం ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ విషయం. ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! అల్లరి నరేష్ హీరోగా 12ఎ రైల్వే కాలనీ... 12ఎ రైల్వే కాలనీ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్న అల్లరి నరేష్ ప్రమోషన్ కార్యక్రమాల్లో చాలా యాక్టివ్‌గా కనిపించాడు. గత కొంత కాలంగా చాలా స్లోగా సినిమాలు చేస్తూ వచ్చిన అల్లరి నరేష్ ఇక ముందు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద దడదడలాడిస్తాను అంటూ ప్రమోషన్ కార్యక్రమాల్లో, ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. ప్రేక్షకులు కోరుకున్నట్లుగా కామెడీ సినిమాలతో పాటు, అన్ని తరహా సినిమాలు, పాత్రలు చేయడం ద్వారా బిజీగా ఉంటాను అని హామీ ఇచ్చాడు. ముఖ్యంగా ఈ సినిమా ప్రమోషన్ సమయంలో అల్లరి నరేష్ ప్రముఖంగా సుడిగాడు సినిమా సీక్వెల్ గురించి స్పందించాడు. సుడిగాడు 2 సినిమాను చేయాలి అనేది చాలా కాలంగా అనుకుంటున్నామని చెప్పుకొచ్చాడు. ఇప్పటికే స్క్రిప్ట్ చర్చల దశలో ఉందని, దాదాపుగా 16 నెలల పాటు సుడిగాడు స్క్రిప్ట్ పై వర్క్ జరిగినట్లు అల్లరి నరేష్ చెప్పుకొచ్చాడు. వచ్చే ఏడాది సుడిగాడు 2 ఉండవచ్చు అని అల్లరి నరేష్ చెప్పారు. గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..! సుడిగాడు సినిమా కథ విషయంలో... గతంలో ఒక వ్యక్తి సోషల్ మీడియాలో సౌత్ ఇండియన్ సినిమాల సీన్స్‌కు లాజిక్ ఉండదు అనే ఉద్దేశంతో సుడిగాడు సినిమాలోని ఒక సీన్ ను షేర్ చేయడం జరిగింది. అప్పుడు చాలా మంది అది ఒక పేరడీ మూవీ అని, దాన్ని లాజికల్‌గా చూడకూడదు అంటూ చెప్పడంతో ఆయన ఆ ట్వీట్‌ను డిలీట్ చేశాడు. సుడిగాడు సినిమాలో ఉండే పేరడీని నార్త్ ఇండియన్స్ అర్థం చేసుకోలేదు. అందుకే పాన్ ఇండియన్ సినిమాలు, ఉత్తరాదిన హిట్ అయిన సినిమాలను పేరడీ చేస్తూ కచ్చితంగా సుడిగాడు 2 ఉంటుంది అని అల్లరి నరేష్ అన్నాడు. దాంతో వారికి అప్పుడు కచ్చితంగా సుడిగాడు సినిమా యొక్క పేరడీ అర్థం అవుతుంది అన్నట్లుగా అల్లరి నరేష్ వ్యాఖ్యలు చేశాడు. సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..? అల్లరి నరేష్ సుడిగాడు ఎప్పుడు..? 2012లో వచ్చిన సుడిగాడు సినిమా కథ చాలా విచిత్రంగా, వింతగా ఉంటుంది. ఇలాంటి కథతో సినిమా తీస్తారా అనే అనుమానం కలిగే విధంగా ఉంటుంది. ఏ మాత్రం లాజిక్ లేకుండా, కేవలం కామెడీ ప్రధానంగా సాగే సుడిగాడు సినిమాను ఇప్పటి తరం ప్రేక్షకులు ఏమేరకు ఆదరిస్తారు అనేది అనుమానమే. ఎందుకంటే ప్రస్తుతం కాలం పూర్తిగా మారింది, జెనరేషన్‌కు తగ్గట్లుగా కథలు, సినిమాలు రావాల్సిందే. పాత మూస పద్దతిలో వచ్చే సినిమాలకు ప్రేక్షకుల నుంచి తిరస్కరణ తప్పడం లేదు. అందుకే సుడిగాడు 2 సినిమాను తీసుకు వచ్చి, అప్పటి మాదిరిగానే విచిత్రమైన, వింత లాజిక్ లేని కథను తీసుకు వస్తే జనాలు ఆదరిస్తారా అనేది అనుమానమే. అయితే ప్రయోగాత్మకంగా మీడియం బడ్జెట్ లేదా లో బడ్జెట్‌లో సినిమాను తీస్తే ఒక వర్గం ప్రేక్షకులు అయినా చూసినా పెద్దగా ఇబ్బంది లేదు. కనుక సుడిగాడు 2 సినిమా విషయంలో అన్ని విధాలుగా జాగ్రత్తలు అవసరం అనేది విశ్లేషకుల అభిప్రాయం. మరి అల్లరోడు ఫైనల్‌గా ఏ కథను ఓకే చేస్తాడో? సుడిగాడు మళ్లీ ఎలా వస్తాడో చూడాలి.

# సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..?



డీజే టిల్లులో హీరోగా సూపర్ హిట్ కొట్టిన సిద్ధు జొన్నలగడ్డ జర్నీ ఏమి సాఫీగా జరగలేదు. ముందు చిన్న చిన్న రోల్స్ చేసుకుంటూ వచ్చి సైడ్ రోల్స్ నుంచి [illegible] రోల్స్ అలా లీడింగ్ యాక్టర్ గా ప్రమోట్ అయ్యాడు. కృష్ణా అండ్ హిస్ లీల సినిమా ఓటీటీ రిలీజ్ అయ్యి సిద్ధుకి మంచి పాపులారిటీ తెచ్చింది. ఇక డీజే టిల్లుతో అతని క్యారెక్టరైజేషన్ అతని పంచుల ప్రవాహం నెక్స్ట్ లెవెల్ అనిపించింది. టిల్లు బోయ్ గా ఆడియన్స్ లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు సిద్ధు. ఆ సినిమా ఇచ్చిన బ్రేక్ తో టిల్లు స్క్వేర్ చేసి ఆ సినిమాతో కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు సిద్ధు. అప్పుడు ఉపేంద్ర.. ఇప్పుడు కాంతారా..? కెరీర్ లో 100 కోట్ల సినిమా పడితే.. కెరీర్ లో 100 కోట్ల సినిమా పడితే ఆ హీరో జోష్ ఎలా ఉంటుందో తెలుసు కదా.. అలానే సిద్ధు టిల్లు స్క్వేర్ తో తన మాస్ స్టామినా చూపించాడు. ఐతే ఆ తర్వాత మాత్రం అతని సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. జాక్ డిజాస్టర్ కాగా రీసెంట్ గా రిలీజైన తెలుసు కదా మిశ్రమ స్పందనతో సరిపెట్టుకుంది. థియేట్రికల్ రిలీజ్ లో సినిమా కొంతమంది బాగుందని అనగా.. మరికొంతమంది పెదవి విరిచారు. ఐతే రీసెంట్ గా డిజిటల్ రిలీజ్ తర్వాత కూడా సినిమాకు అదే రేంజ్ రెస్పాన్స్ వచ్చింది. %ూశ్రీంశీ =ఝుం% - ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! తెలుసు కదా సినిమాలో సిద్ధు రోల్ నిజంగానే టిపికల్ గా అనిపిస్తుంది. ఐతే డీజే టిల్లు అదే ఆడియన్స్ అంతా టిల్లు రోల్ ని బాగా ఇష్టపడి ఆ తర్వాత అతను చేస్తున్న ఏ పాత్ర అయినా దాంతో పోల్చుకుంటున్నారు. అక్కడ రిజల్ట్ తేడా కొట్టేస్తుంది. తెలుసు కదా సినిమా సిద్ధు కాబట్టే డేర్ చేశాడన్న కామెంట్ ఉంది. ఐతే ఆడియన్స్ అతని నుంచి ఇంకా ఏదో ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అతని మీద ఉన్న ఈ ఇష్టమే అతన్ని సాదాసీదా పాత్రల్లో చూడలేకపోతున్నారు అనేలా ఉంది. 'గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..! డీజే టిల్లు కాదు అంతకుమించిన ఎంటర్టైన్మెంట్.. అందుకే సిద్ధు కూడా నెక్స్ట్ రాబోతున్న సినిమాలతో డీజే టిల్లు కాదు అంతకుమించిన ఎంటర్టైన్మెంట్ ఇచ్చేందుకు రెడీ అనేలా ఉన్నాడు. బడాస్ తో పాటు మరో ప్రాజెక్ట్ సిద్ధు చేస్తున్నాడు ఈ రెండు సినిమాలు సిద్ధు ని ఇష్టపడే ఆడియన్స్ కి ఫుల్ ఫీస్ట్ అందిస్తుందని టాక్. మరి సిద్ధు జొన్నలగడ్డ నెక్స్ట్ సినిమాలైనా సూపర్ సక్సెస్ ఇస్తాయా లేదా అన్నది చూడాలి. సిద్ధు మాత్రం సక్సెస్ తో ఉత్సాహాన్ని తెచ్చుకున్నా తన ఫెయిల్యూర్స్ ని లెసన్స్ గా తీసుకుంటూ నెక్స్ట్ సినిమాలకు ఎలా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయాలి.. సూపర్ హిట్ సినిమాలు ఎలా అందించాలనే విషయం మీద గట్టి ఎఫర్ట్ పెట్టేస్తున్నాడని అర్ధమవుతుంది.

# ఎట్టకేలకు గుడ్‌న్యూస్ చెప్పిన రాజా సాబ్ టీమ్




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్న సినిమా ది రాజా సాబ్. హార్రర్ మూవీస్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ పలు కారణాల వల్ల ఎన్నో సార్లు వాయిదా పడుతూ ఆఖరికి జనవరి 9న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్నప్పటికీ ఇంకా ఈ సినిమా ప్రమోషన్స్ ను మొదలుపెట్టకపోవడంతో ఫ్యాన్స్ టెన్షన్ పడుతూ వచ్చారు. అప్పుడు ఉపేంద్ర.. ఇప్పుడు కాంతారా..? ఈసారైనా చెప్పిన డేట్ కు సినిమా రిలీజవుతుందా లేదా అని అనుమానపడిన వారు కూడా ఉన్నారు. అయితే వారందరి అనుమానాలకు చెక్ పెడుతూ మేకర్స్ రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ ను అనౌన్స్ చేశారు. రాజాసాబ్ నుంచి ఈ ఫస్ట్ సింగిల్ ప్రభాస్ బర్త్ డే రోజునే రిలీజ్ కానుందని అన్నారు. కానీ తెలియని కారణాల వల్ల అప్పుడు ఆ సాంగ్ రిలీజవలేదు. నవంబర్ 23న రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ మళ్లీ తర్వాత కూడా అదుగో ఫస్ట్ సింగిల్ ఇదుగో ఫస్ట్ సింగిల్ అన్నారు తప్పించి ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. అయితే ఇప్పుడు మేకర్స్ రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ గురించి ఓ కీలక అప్డేట్ ఇచ్చారు. రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ నవంబర్ 23వ తేదీన రిలీజ్ కానున్నట్టు చిత్ర యూనిట్ అధికారికంగా ఓ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేసింది. ఈ సాంగ్ లో ప్రభాస్ స్టైల్, రెబల్ సాబ్ స్వాగ్, రాజా సాబ్ వైబ్ తో పాటూ తమన్ మ్యూజికల్ మ్యాజిక్ కూడా ఉంటుందని డైరెక్టర్ మారుతి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! డిసెంబర్ 25 కల్లా ఫస్ట్ కాపీ రెడీ నవంబర్ 23న ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేసి, ఆ తర్వాత వరుసగా మిగిలిన సాంగ్స్ ను కూడా రిలీజ్ చేయాలని, సినిమాను కూడా డిసెంబర్ 25 నాటికల్లా ఫస్ట్ కాపీని రెడీ చేసి, ఇకపై పూర్తి స్థాయి ప్రమోషన్స్ ను నిర్వహించి, రాజా సాబ్ ను గ్రౌండ్ లెవెల్ ఆడియన్స్ కు కూడా రీచ్ అయ్యేలా చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో మొత్తం 5 సాంగ్స్ ఉన్నాయని సమాచారం. మొదటి సారి ప్రభాస్ హార్రర్ కామెడీ జానర్ లో సినిమా చేస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించింది.



# ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..!

**ఇక బాలీవుడ్‌లో ఈమె మూడు నాలుగు సినిమాలు చేస్తోంది. ఆ సినిమాలు వివిధ దశల్లో ఉన్నట్లు ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల నుంచి సమాచారం అందుతోంది.**

మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో బిజీ హీరోయిన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె భారీ పారితోషికం తీసుకుంటున్న హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది. హిందీలో ఇంకా సరైన బ్రేక్ దక్కనప్పటికీ ఆమెకు వరుస సినిమా ఆఫర్లు వస్తున్నాయి. ఇక టాలీవుడ్‌లో మృణాల్ ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. ఆమె వద్దకు వారానికి ఒక నిర్మాత వెళ్తూనే ఉన్నాడట. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న మృణాల్ ఠాకూర్ త్వరలోనే డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అదే కాకుండా అల్లు అర్జున్-అట్లీ కాంబోలో రూపొందుతున్న సినిమాలోనూ మృణాల్ ముఖ్య పాత్రలో కనిపించబోతుంది. ఇక బాలీవుడ్‌లో ఈమె మూడు నాలుగు సినిమాలు చేస్తోంది. ఆ సినిమాలు వివిధ దశల్లో ఉన్నట్లు ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల నుంచి సమాచారం అందుతోంది. 'గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..! మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా... ఇప్పుడు బిజీగా ఉన్న మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. తీవ్రమైన ఒడిదొడుల మధ్య కెరీర్ సాగించింది. 2012లో బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చిన మృణాల్ ఆ సమయంలో అరకొర పారితోషికంతో చాలా ఇబ్బంది పడింది. అయినా నిరుత్సాహం చెందకుండా మంచి ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తూనే వచ్చిందట. బుల్లి తెరపై వచ్చిన గుర్తింపుతో సినిమా ఇండస్ట్రీలో 2014లో ఎంట్రీ ఇచ్చింది. హలో నందన్ అనే చిన్న మరాఠి సినిమాలో నటించడం ద్వారా మృణాల్ ఠాకూర్ వెండి తెరకు పరిచయం అయింది. 2014లో మూడు సినిమాలతో వచ్చినా ఏ ఒక్కటి మృణాల్‌కి కమర్షియల్ బ్రేక్ తెచ్చి పెట్టలేదు. అయినా కూడా హీరోయిన్‌గా తన ప్రయత్నాలు చేయడం మాత్రం మానలేదు. మొత్తానికి మృణాల్ ఠాకూర్ ఎక్కడ తగ్గకుండా ప్రయత్నాలు చేస్తూ వచ్చింది. సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..? టాలీవుడ్, బాలీవుడ్‌లో బిజీ బిజీగా... సాధారణంగా ఒక హీరోయిన్ లేదా మరెవ్వరైనా ఒకటి రెండు ప్రయత్నాలు చేసి, కొన్ని సంవత్సరాల వరకు ప్రయత్నించి వెనక్కి తిరిగి వెళ్లి పోతారు. కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం వరుస ఫెయిల్యూర్స్ వచ్చినా వెనక్కి తగ్గలేదు. అందుకు చాలా పెద్ద కారణం ఉందని ఇటీవల మృణాల్ ఠాకూర్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇండస్ట్రీలో పట్టు వదలని విక్రమార్కుడిగా ప్రయత్నాలు చేయడానికి కారణం కసి, కోపం అంటూ తన అమ్మకు జరిగిన ఒక అవమానంను గుర్తు చేసుకుంది. బంధువుల్లో కొందరు మా ఫ్యామిలీని చాలా చిన్న చూపు చూసేవారు. ముఖ్యంగా ఒక సారి అమ్మ బంధువులు కారు ఎక్కేందుకు ప్రయత్నించిన సమయంలో తిరస్కరణకు గురి అయింది. అప్పుడే నాకు చాలా బాధ అనిపించింది. ఆ సమయంలోనే నేను అమ్మకు సముచిత గౌరవం దక్కే విధంగా చేయాలని నిర్ణయించుకున్నాను, అందుకే ఇండస్ట్రీలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కష్టపడి నిలిచాను అంది. మూవీ రివ్యూ : 12 ఏ రైల్వే కాలనీ సీతారామం సినిమాతో మృణాల్ స్టార్‌డం.. ఇప్పుడు తన ఫ్యామిలీ మొత్తంలో అత్యంత ఖరీదైన కారు ఉన్నది తనకే అని, అమ్మ ఇప్పుడు ఆ ఖరీదైన కారులో తిరుగుతూ ఉంటే చాలా గొప్ప విజయాన్ని సొంతం చేసుకున్న ఫీల్ కలుగుతుంది అన్నట్లుగా మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ విషయం వైరల్ అవుతోంది. మృణాల్ తన అమ్మపై ఉన్న ప్రేమతో, ఆమెను ఫ్యామిలీలో గర్వించే విధంగా చేయడం కోసం తాను చాలా కష్టపడింది. దాదాపు పదేళ్ల పాటు హిట్ లేకున్నా, ఆఫర్ల కోసం వెతుక్కుని మరీ మృణాల్ ఠాకూర్ సినిమాలు చేస్తూ వచ్చింది. తెలుగులో ఈమె సీతారామం చేసే వరకు హిందీలో చాలా సినిమాలు చేసినా కనీసం ఇండస్ట్రీ వర్గాల వారు ఈమెను గుర్తించే స్థాయిలో హిట్ పడలేదు. దాంతో మృణాల్‌కి కచ్చితంగా మంచి బ్రేక్ ఇచ్చిన సినిమా సీతారామం అంటారు. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు ముందు ముందు ఆమెకు మరింత భారీ విజయాలను అందిస్తాయనే విశ్వాసం వ్యక్తం అవుతోంది.

# 'గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..!



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండకు నేషనల్ క్రష్ రష్మిక మందన్నకు వివాహ నిశ్చితార్థం అయింది అని జాతీయ మీడియాలోనూ వార్తలు వచ్చాయి. వచ్చే ఏడాది ఆరంభంలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారు అని, ఇద్దరూ ఎంగేజ్‌మెంట్ రింగ్స్ పెట్టుకుని తిరుగుతున్నారు అని కూడా ప్రచారం జరుగుతోంది. ఆ మధ్య రష్మిక మందన్న ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో చాలా మంది విజయ్ దేవరకొండ గురించి ప్రశ్నించిన సమయంలో ఆమె నవ్వుతూ, సిగ్గుపడుతూ మెలికలు తిరగడంతో మొత్తం విషయం అర్థం అయింది. ఇద్దరి మధ్య ప్రేమ మాత్రమే కాకుండా అంతకు మించి ఉంది, అది నెక్స్ట్ లెవల్‌కి వెళ్లబోతుంది అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ మధ్య కాలంలో రష్మిక, విజయ్ దేవరకొండ తరచు కలిసి కనిపించడం ద్వారా ఇద్దరి మధ్య రిలేషన్ పై క్లారిటీ వచ్చింది అనే విషయం తెల్సిందే. %ూశ్రీంశీ =ఝుం% - ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాతో రష్మిక మందన్న... తాజాగా రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాలో హీరోయిన్‌గా నటించిన విషయం తెల్సిందే. సినిమాకు కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో మంచి ఫలితం రాలేదు. కానీ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక మంచి ప్రయత్నం, ఒక అమ్మాయి జీవితంలో ఎదుర్కొంటున్న పరిస్థితులను గురించి చక్కగా చూపించారు అంటూ చాలా పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. చూసిన కొందరు ప్రేక్షకులు కూడా పాజిటివ్‌గా రెస్పాన్స్ ఇచ్చారు. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తే హీరోగా దీక్షిత్ శెట్టి నటించిన విషయం తెల్సిందే. అతడి నటన సైతం ఆకట్టుకుంది. అతడి యొక్క చూపులతో పాటు, అతడి యొక్క యాక్టింగ్ విషయమై చర్చ జరిగింది. ఇప్పుడు అతడు బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. ఆ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో దీక్షిత్ పాల్గొంటున్నాడు. %ూశ్రీంశీ =ఝుం% - సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..? హీరో దీక్షిత్ శెట్టి ఇంటర్వ్యూలో... బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి సినిమా ప్రమోషన్‌లో భాగంగా దీక్షిత్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రష్మిక మందన్న గురించి స్పందించాడు. ఆసమయంలోనే ఇంటర్వ్యూ హోస్ట్ అందరిలో ఉన్న ప్రశ్న అయిన రష్మిక మందన్న ఎంగేజ్‌మెంట్, ఆమె ప్రేమ వ్యవహారం గురించి ప్రశ్నించారు. దాంతో దీక్షిత్ ఆ సమయంలో సమయస్ఫూర్తితో స్పందించాడు. రష్మిక మంచి నటి, ఆమెతో సినిమా షూటింగ్ సమయంలో కేవలం సినిమాల గురించి మాత్రమే మాట్లాడటం జరిగేది. ఎప్పుడు కూడా ఆమె యొక్క పర్సనల్ విషయాలను గురించి అడగలేదు. ఎప్పుడూ నేను ఆమె ప్రేమ వ్యవహారం గురించి ప్రశ్నించలేదు. కనుక నాతో గర్ల్‌ఫ్రెండ్ గా నటించినప్పటికీ ఆమె ప్రేమ వ్యవహారం గురించి తెలియదు అన్నాడు. అయినా అలాంటి విషయాలు నాకు అనవసరం అన్నట్లుగా దీక్షిత్ చాలా సైలెంట్ గా సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నాడు. %ూశ్రీంశీ =ఝుం% - మూవీ రివ్యూ : 12 ఏ రైల్వే కాలనీ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లి... రష్మిక మందన్న యానిమల్, పుష్ప, ఛావా సినిమాలతో పాన్ ఇండియా రేంజ్ లో మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ ఏడాది లో వచ్చిన సినిమాలతో ఆకట్టుకుంది. సల్మాన్ ఖాన్ తో చేసిన సికిందర్ సినిమా తీవ్రంగా నిరాశ పరిచిన కూడా ఆ సినిమా రష్మిక ఆఫర్లను తగ్గించలేక పోయింది. మొత్తానికి హీరోయిన్‌గా రష్మిక మందన్న బాలీవుడ్‌తో పాటు, అన్ని భాషల ఇండస్ట్రీలోనూ బిజీ బిజీగా సినిమాలు చేస్తోంది. ఒక వైపు పెద్ద హీరోలతో, వందల కోట్ల బడ్జెట్ సినిమాలు చేస్తూనే మరో వైపు నటిగా తనను తాను నిరూపించుకోవడం కోసం ఇలా గర్ల్‌ఫ్రెండ్ తరహా సినిమాలు చేస్తోంది. వచ్చే ఏడాది పెళ్లి చేసుకోబోతున్న నేపథ్యంలో రష్మిక సినిమా ఎంపిక కాస్త తగ్గించిందనే వార్తలు వస్తున్నాయి. అందుకే ఈమె చేతిలో కొత్త సినిమాలు ఎక్కువ లేవు. పెళ్లి తర్వాత చిన్న గ్యాప్ తీసుకుని రష్మిక మరిన్ని సినిమాలు చేస్తుందేమో చూడాలి.